ఆంధ్రపత్రిక
చందా వివరములు: దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)

	రు. న.పై.		రు. న.పై.
సంవత్సర చందా	28 00	3 మాసముల చందా	7 00
6 మాసముల చందా	14 00	నెల చందా పోస్టుద్వారా	2 50

నెలచందా ఆఫీసునకుగాని ఏజంటునకుగాని లోకల్‌గా 2 40
విడిప్రతి పాదాదివాళ్లు 0.07న.పై ఆదివారం దినపత్రిక 0 18
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

Regd. No. M 1118

సంపుటం 46 సంచిక 174

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

320728

2 GOOD LIFCO BOOKS!

లిటిల్ లిఫకో డిక్షనరీ	లిఫ్‌కో ఆంగ్ల స్వబోధిని
(ఇంగ్లీషు-ఇంగ్లీషు-తెలుగు)	(తెలుగులో)
• 628 పేజీలు	• 504 పేజీలు
• దర రు. 3.50	• దర రు. 3.00
• పోస్టుద్వారా రు. 4.65	• పోస్టుద్వారా రు. 4.00

LIFCO, Madras-17; Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams' Rly. Stalls.

సోమవారం 21-9-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

ఆహారోత్పత్తి ఇప్పటికన్నా 3 రెట్లు పెరిగితేగాని అవసరం తీరదు

ఆంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్రం ఆమోదం

విదేశీద్రవ్యంలోటు ఉండబోదని లాల్ బహదూర్ శాస్త్రి హామీ

రాజమండ్రి మిల్లుతో పాటు ఇంకో కాగితం మిల్లు నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వానికి సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 19. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన ఎరువుల కర్మాగారం వ్యవహారాన్ని త్వరితగతిన సాగించడానికి భారతప్రభుత్వం అంగీకరించిందని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ వెల్లడించారు.

రాజమండ్రి కాగితపు కర్మాగారాన్ని విస్తరించటానికి గూడా పథకం సిద్ధంగా ఉన్నదని చేతిపనులు, కుటీర పరిశ్రమల ప్రభుత్వ విక్రయశాలల ప్రారంభోత్సవం జరుపుతూ మంత్రిదమంత్రి తెలియజేశారు.

ఈ విక్రయశాలను ఇటీవలనే పునర్నిర్మించారు.

ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి సభకు వేదికకు అధ్యక్షతి వహిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో తలపెట్టిన రెండు ఎరువుల కర్మాగారం విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రజలకు అందరికీ ఎంతో సంతృప్తి కలిగించిందనన్నారు. ఇందుకు ఆంధ్రులు కృతజ్ఞులై ఉంటారన్నారు.

ఈ ఎరువుల కర్మాగారానికి దాదాపు రు. 30 కోట్లు ఖర్చు కావచ్చునని అంచనా వేశారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తమ ప్రసంగంలో ఇంకా ఈవిధంగా తెలియజేశారు. "పెద్ద, చిన్న పరిశ్రమలను రాలాబాటిని అభివృద్ధిపరచే విషయంలో దేశం స్వయంపోషకం కావటం పోషణ, ఉక్కు కర్మాగారాల్లాంటి భారీ పరిశ్రమలను అభివృద్ధి పరచవలసి ఉంది. అయినప్పటికీ వివిధ రాష్ట్రాల్లోను చిన్నచిన్న ఉక్కు కర్మాగారాలను నెలకొల్పే విలున్నదీ లేనిదీ పరిశీలిస్తున్నాము. రాష్ట్రాల్లో ఆ విధమైన చిన్న ఉక్కు కర్మాగారాలను ఏర్పాటు చేసే భాగానే వుంటుంది. దీనివల్ల దిగుమతి చిక్కులు తొలగిపోవడం మాత్రమే గాకుండా కొంతవరకు పరదేశాన్ని తిన్నట్లుతుంది.

'దేశాన్ని పారిశ్రామికం చేయటానికి చిన్న పరిశ్రమలు ముఖ్యం. ప్రతి రాష్ట్రంలోను, భారీ పరిశ్రమలను నెలకొల్పటం సాధ్యం కాకపోవటమే దీనికి కారణం. కాబట్టి చిన్న పరిశ్రమలలో ప్రజలకు అభిరుచి కలిగించాలి. అనేక మంది ప్రజలకు ఉద్యోగం చూపించటానికి గూడా ఈ రకం పరిశ్రమలు అవసరం.

మూడవ ప్రణాళికలో చిన్న పరిశ్రమల విస్తరణ

మూడవ ప్రణాళికలో చిన్న పరిశ్రమలను విస్తరించాలని అనుకుంటున్నాము. రెండవ ప్రణాళికలో చిన్న పరిశ్రమలకు రు. 200 కోట్లు కేటాయించి ఉండగా ఇప్పుడు మూడవ ప్రణాళికలో ఈ మొత్తాన్ని రు. 600 కోట్లకు హెచ్చించదలచాము.

చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలలో ఉత్పత్తి అయ్యే సరుకులను అమ్మటంలో ఎలాంటి ఇబ్బందిగాని ఉండదని అనుకుంటున్నాము. దేశంలో చిన్న పరిశ్రమలలో ఉత్పత్తి అయిన రు. 37 లక్షల విలువగల ఇంజనీరింగ్ సరుకులను నిరుడు ఎగుమతి చేయటం జరిగింది. అభివృద్ధి చెందిన ఇతర దేశాల సరుకుల పోటీని గూడా అవి తీటుకున్నవి. భారత కుటీర పరిశ్రమల సరుకులకు విదేశాలలో మంచి గిరాకీ ఉంది. ఇటీవల చికాగోలో జరిగిన వ్యాపార సంతలో రు. 150 లక్షల విలువగల భారత చేనేత వస్త్రాలకు అక్కడి భారతీయుల వేగాలు కుదిర్చింది. ఈ పని ఒక్క 15 రోజుల్లో నే పూర్తయింది. మనము చేయవలసిందల్లా మాది

3 వ పేజీ చూడుడు

'వెనుకపడిన దేశాలు ముందడుగు వేయాలి'

టెహరాన్‌లో శ్రీ నెహ్రూ హితవు:

భారతీయులచే 10 లక్షల రియాల కానుక

టెహరాన్, సెప్టెంబరు 20: పాశ్చాత్యదేశాలు త్వరితగతిని అభ్యుదయం సాటిస్తూవుంటే బడుగుదేశాలు వెనుకపడకూడదని, పాశ్చాత్యదేశాలతోపాటు పురోగమించడానికి అహోరాత్రం కృషిచేయాలని భారతప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

ఖమీరంగసభలో ఆయన ప్రసంగిస్తూ వెనుకపడిన దేశాలు స్వకీయ శక్తిని నమ్ముకొని అభ్యుదయకోసం శ్రమించాలని హితవు చెప్పారు. ఇరానులపహాయం తీసుకోవచ్చునని, స్వయంకృషే ప్రధానమైనదిగాని, పరసహాయం దానికి అనుబంధమైనదిగా మాత్రమే వుండాలని చెప్పారు.

"కాలం పవనాలను ప్రజలు తమ కాళ్లపై తామునిలబడి ఎదుర్కొనగలిగితే ఎవరికీ అభ్యుదయగమ్యం చేరలేదు. సమస్యలను పరిష్కరించు కొనడంలో ఒక్కొక్క దేశానికి ఒక్కొక్క మార్గం వుంటుంది. వీటిలో రైతివారు వేలు పెట్టరాదు. విజ్ఞానశాస్త్రంలో విజయాలను ప్రజాసామాన్యం అభ్యుదయానికి ఆయుధాలుగా వినియోగించాలి" అని శ్రీ నెహ్రూ నొక్కి చెప్పారు.

స్వాతంత్ర్య సమరంలో విజయం చేబట్టిన భారతదేశం ప్రజాసామాన్యం అభ్యుదయానికి రెండవ "పయనం" ప్రారంభించిందన్నారు.

శ్రీ నెహ్రూకు పౌరసన్మానం కూడా జరిగింది. టెహరాన్ మేయర్ కళాత్మకమైన పేటికను బహూకరించారు.

అనంతరం శ్రీ నెహ్రూ వినోదార్థం పర్వతారోహకులు గడ్డి యుద్ధంవంటి క్రీడను ప్రదర్శించారు.

65 వేల రూపాయల కానుక సమర్పణ

టెహరాన్‌లోని భారతీయులు ఇండియన్ క్లబ్బులో శ్రీ నెహ్రూ గౌరవార్థం విందుచేశారు. ప్రధాని జాతీయనిధికి గాను 10 లక్షల రియాల్ల కానుక (65 వేల రూపాయలతో సమానం) సమర్పించారు.

సాయంకాలం, భారతరాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ శ్రీ నెహ్రూపట్ల గౌరవసూచకంగా విందు ఏర్పాటు చేశారు.

షాతో సమావేశం

శ్రీ నెహ్రూ షేటిమధ్యాహ్నం ఇరాన్ రాజుతో చాలాసేపు ముచ్చటించారు. ఆయనతో కలసి భోజనం చేశారు కూడా.

ఇరాన్ భారత్ లమధ్య సాన్నిహిత్యం

టెహరాన్, సెప్టెంబరు 19: భారతదేశం, ఇరాన్ తమ పాచీన సంబంధాలను పునరుద్ధరించి, ప్రజాశ్రేయస్సుకు సమైక్యకృషి జరపవలెనని భారత ప్రధాని శ్రీ నెహ్రూ గతరాత్రి యిక్కడ పేర్కొన్నారు.

పర్యాప్రధాని డాక్టర్ ఎం. ఎగ్బాల్ శ్రీ నెహ్రూ గౌరవార్థం గతరాత్రి విందుచేశారు. ఆ సందర్భంలో డాక్టర్ ఎగ్బాల్ ప్రసంగిస్తూ పర్యా, భారతదేశాలమధ్య అనాదిగావున్న సంబంధాలను ప్రస్తావించి శ్రీ నెహ్రూ రాక వల్ల ఉభయదేశాలమధ్య సుహృద్భావం పెంపొందగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

శ్రీ నెహ్రూ పరమధామమైన భారత్ - ఇరాన్‌లు గతాన్ని మరచి వర్తమానంలో మరింత సన్నిహితులై భవిష్యత్తుపరించి సమాలోచనలు జరిపేవారని అన్నారు. అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తత ప్రబలి ఉన్న ఈసమయంలో ఏఅగ్రరాజ్యమూ ఇంతకంటె తక్కువ ఏర్పాటుకు ఒప్పుకోవజాలదన్నారు.

తపతీనది వరదల్లో 60 మంది మృతి

12 మైళ్ల రైలుమార్గం ధ్వంసం

సూరత్, సెప్టెంబరు 19: తపతీనది వరదలు క్రమక్రమంగా తీవ్రమవుతున్నాయి. ఈ వరదలు పట్నాన్ని చిందరవందర చేశాయి. రాకపోకలునిలిచిపోయాయి. వేలాదిజనం నిలువనీడలేక అల్లాడిపోతున్నారు.

మొత్తం60మందిదాకా మరణించినట్లు విశ్వసనీయ వర్గాలవారు అందజేశారు.

పట్నంలోను, జిల్లాలోను ఈ సంఖ్య 150కి మించవచ్చని జిల్లాకలెక్టరు చెప్పారు.

కోరుమిలివద్ద గండివల్ల 25,000 ఎకరాలకు దెబ్బ

వరదప్రాంతాలలో మంత్రుల పర్యటన

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

నరసాపురం, సెప్టెంబరు 20: కూళ్ళలాకు చేయవలో కోరుమిలివద్ద గోదావరికి గండిపడినందున వానపల్లి, మండపల్లి, పల్లిపురం గ్రామాలకుచెందిన 25,000 ఎకరాల పంట చేలు ధ్వంసమైనవి.

గోదావరివరద కారణంగా తూర్పు గోదావరిజిల్లాలో నష్టపడిన గ్రామాలను పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, విద్యాశాఖమంత్రి శ్రీ పట్టాభిరామారావు ప్రత్యేక ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్, రెవన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎమ్. టి. రాజు, జిల్లా కలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డి, కాపు సభ్యుడు శ్రీ గుబ్బరాజు, శ్రీయుతులు ఆర్. లింగమూర్తి, ఆర్. వెంకటరావు రావుగారలు నిన్న చూచారు. వరద కారణంగా వానపల్లి గ్రామంలో 3,000 మందిని వేరే ప్రాంతానికి తరలించారు.

ముత్యాలపారిలంక, గనిసెట్టివారిలంక, పత్తేలంక, ఇందిరాల్లంక గ్రామాలు నీటిలో ఉన్నవి.

యేనుగువానిలంక, కొత్తపల్లి, మంజవరపుకోట, కొత్తారిలంక, వాటి శివారు గ్రామాలుకూడా వరదవల్ల నష్టపడినవి.

బొబ్బర్లంకవద్ద గొల్లమిరుడిగట్టు వెయ్యిఅడుగులు జారిపడినది. దానినీంమండపల్లి, పల్లపాలెం, లక్ష్మీపోలవరం, కద్దగట్టు జారిపడిన ప్రదేశాలనూ మంత్రులు చూచారు.

మండపల్లి, రామచంద్రపురం, ద్రాక్షారామంలలోని వరద బాధితుల సహాయ కేంద్రాలను మంత్రులు చూచారు

రాజోలుతాలూకాలో 22 గ్రామాలు వరదవల్ల నష్టపడినవి. 9,700 ఎకరాల పంటచేలు వరదపాలైనవి. ముమారు 4,000 కుటుంబాల వారు నష్టపడ్డారు. ఆ గ్రామాలను కూడా మంత్రులు చూచారు.

రాజమండ్రివద్ద పరిస్థితి

రాజమండ్రి, సెప్టెంబరు 20: ఇవాళ్ళ ఉదయం ఎనిమిదింటికి ధవళేశ్వరం ఆనకట్టపై గోదావరి నీటిమట్టం 16-7 అడుగులున్నది. రాజమండ్రి రైలుమార్గం రెండు కిందట61.6 అడుగులున్నది. వరద తగ్గుతోంది.

అయితే గోదావరి నీటిమట్టం రైలు వంతెనవద్ద 58 అడుగులు దాకా తగ్గితే తప్ప రాజమండ్రి పట్టణంలోని అయిదు వార్డులలో నిలచిన వానినీరు బయటికిపోవడం సాధ్యంకాదు. వరద అంతా తగ్గడానికి కనీసం ఇంకొఅయిదు గోజులయినా పడుతుంది. అంతవరకూ ఆ వార్డులలోని కొత్తపురస్థులు ఇప్పటికొట్లనే కాలక్షేపం చేయవలసి ఉంటుంది. పురపాలక సంఘం ఎన్నికలు ఈ నెల 28 వ తేదీ నే జరుగుతవి. వాయిదా పడలేదు. వరదవల్ల నష్టపడిన ప్రాంతాలను శాసనసభ్య ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య నిన్నటి నుంచీ చూస్తున్నారు.

వరద తగ్గుతోంది కనుక కొట్లలో ప్రజలు కోలుకొని మామూలునీతికి వస్తున్నారు. వరదనీరు ఇప్పటికీ నిలచి ఉన్న పల్లపు ప్రాంతాలనుంచి వచ్చిన వారికి పునరావాసాది సౌకర్యాలు యేర్పాటు చేయడం ప్రస్తుత సమస్య. గోదావరికి ఎగువన మళ్ళీ వానలు కురవటమంటూ ఎంతలో జరగబోతే పల్లపుప్రాంతాలనుంచీ వచ్చిన వారు త్వరలో నే నివాసాలకు తిరిగి వెళ్ళే అవకాశం ఉంటుంది.

వరద బాధితుల సహాయ సంఘం నేటి ఉదయం సమావేశమైంది. రాజమండ్రి పల్లపు ప్రాంతాలలో నిలచిన నీరంతా తీసివేయడానికి వరదబాధితులకు భోజనం పెట్టాలని తీర్మానించారు.

వరద బాధితుల విషయంలో ప్రత్యేకంగా యేర్పాటుచేసిన రైలు పెట్టెలోకి మకాం మార్చిన రైల్వే ఉద్యోగులు తమ

(3-వ పేజీ చూడుడు)

సర్వశక్తులూ కేంద్రీకరించి కృషిచేయాలని రాష్ట్రాలకు పాటిల్ హెచ్చరిక

వ్యవసాయోద్యమంలో గ్రామ కార్యకర్తల వినియోగం; సమాజవికాస శాఖకు సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: యావచ్ఛక్తినంపదలను అంగబలాన్ని వినియోగించి, తత్సంబంధమైన శాఖల కార్యక్రమాలను సమన్వయపరచి వచ్చేరాబోయేకాలంలో ఆహారోత్పత్తి పెంపొందించడానికి కృషిచేయమని భారతప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తిచేశారు.

ఉత్పత్తికి సంబంధించిన అన్నిస్థాయిలలోను ఈ కృషి విజయవంతంగా కొనసాగించడం అత్యావశ్యకమని పేర్కొంటూ కలుగచేయడానికి తగు చర్యలు జరపాలని శ్రీ పాటిల్ సూచించారు.

ఈసందర్భంలో శ్రీ పాటిల్ రాష్ట్రప్రభుత్వాల వ్యవసాయశాఖ మంత్రులకు ఒక లేఖ పంపారు. "ఆహారోత్పత్తి పెంపొందించడం చాలా ప్రధానమైన సమస్య. మీరు, నేను కూడా ఆలోచనలు అన్నీ కేంద్రీకరించి శ్రద్ధతో పరిశీలిస్తున్న సమస్య ఇది" అని ఆయన వ్రాశారు.

శ్రీ పాటిల్ ఇంకా ఇలా తెలియపరిచారు: "ఉత్పత్తి క్రమాన్ని, అవసరాలు పెరుగుతూ ఉండడాన్ని పరిశీలించితే ఉత్పత్తి పెంచడానికి మనం చేస్తున్న కృషి పంటు పడడానికి వీలు లేదని స్పష్టం అవుతుంది, అంతే కాదు. వానాటికి పెరుగుతున్న అవసరాలు తీర్చడానికి ఇప్పటి పెరుగుదల మేరకు మూడు రెట్లు అధికంగా ఉత్పత్తి పెంపొందించడానికి మన్నదం కృషిచేయవలసి ఉన్నది.

"ఈ ఏడాది 7,35,00,000 టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అయినవి. మున్ముందూ ఇంతమొత్తం దేశంలో ఉత్పత్తికాలేదు. అయినప్పటికీ దానివల్ల ధరలలో చెప్పుకొనదగిన మార్పు ఏమీ రాలేదు. ఆదేనమయంలో గడంలో జనసంఖ్య పాలుకు నూటికి 1.9 వంతు మేరకు పెరుగుతున్నది. దీనినిబట్టి తృతీయ ప్రణాళిక కాలం ముగిసేసరికి యువ జనసంఖ్య 48 కోట్లకు పెరుగవచ్చు"

తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరికి భారతదేశానికి పాలుకు పదికోట్లటన్నుల ఆహారధాన్యాలు అవసరం అవుతవని ఫోర్డ్ సంస్థ పరిశీలనవర్గం అంచనా వేశారు. ఈ అంచనాగురించి ప్రస్తావిస్తూ శ్రీ పాటిల్ ఇలా పేర్కొన్నారు: "కొన్ని సంవత్సరాలలో పంటలకు దెబ్బతినవచ్చు. కనుక 11 కోట్లటన్నుల మేరకు ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచడం మనలక్ష్యంగా నిర్ణయించుకోవలసి వుంటుంది. గత పదిసంవత్సరాల కాలంలో పాలుకు నూటికి కేవలం మూడు వంతుల మేరకు మాత్రమే ఉత్పత్తి పెరిగినట్లు అంచనా వేయడమైనది. 11 కోట్ల టన్నుల మేరకు తిండిగింజల ఉత్పత్తి పెంచేలక్ష్యం సాధించడానికి పాలుకు నూటికి ఎనిమిదివంతుల మేరకు ఉత్పత్తి పెరిగేటట్లు చూడడం అవసరం. లేకపోతే తృతీయ ప్రణాళిక కాలం ముగిసేసరికి దేశంలో సుమారు 280 లక్షల టన్నుల ఆహారధాన్యాలకొరత ఏర్పడుతుంది. దిగుమతి చేసుకోగల స్థోమతు ఉన్నప్పటికీ ప్రపంచంలో ఏ దేశమూ ఇంత మొత్తాన్ని మనకు సరఫరా చేయలేదు. ముందు ఏర్పాటు గలిగినలోటు భయంకరంగా ఉన్నది. కనుక నే ఆహారోత్పత్తి అధికంగా పెంచకపోతే సంభవించే పరిణామాలను ఊహించడానికి కూడా నేను భయపడుతున్నాను."

"ఆహారోత్పత్తికి అత్యధిక మైన ప్రాధాన్యం ఇవ్వడం అవశ్యకం. అధికారులు అయినా అనధికారులు అయినా అగ్రశ్రేణికి చెందిన వాయువులే ఈ బాధ్యతి నిర్వర్తించవలసి ఉన్న" దని రాష్ట్ర ముఖ్య మంత్రులకు పంపిన వేరొక లేఖలో శ్రీ పాటిల్ తెలియపరిచారు.

భారత ప్రభుత్వ సమాజవికాస సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. జే కు కూడా శ్రీ పాటిల్ ఒక లేఖ పంపారు. గ్రామసేవకులు, అభివృద్ధి కేంద్రాల ఉద్యోగులుకూడా వచ్చే రాబోయే పంటకాలంలో ఉత్పత్తి పెంపొందించే కార్యక్రమ నిర్వహణానికి తమ కేంద్రములో నూటికి 80 వంతుల మేరకు వినియోగించేటట్లు చూడమని, ఇతరపనులు అన్నిటికి మించిన ప్రాధాన్యం ఈ బాధ్యతి నిర్వర్తించడానికి ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి శాఖ కమిషనర్లను ఆదేశించవలసినదని శ్రీ పాటిల్ తన లేఖలో శ్రీ జే కు విజ్ఞప్తి చేశారు.

నిరాయుధీకరణ సమస్య శాశ్వత పరిష్కారం: కృశ్చేవ్ ఆకాంక్ష

ధర్మచింతన, క్రైస్తవమతంలో నమ్మకం ఉంటే తన ప్రతిపాదన ఆమోదించాలనివిజ్ఞప్తి

లాస్ ఏంజెలెస్, సెప్టెంబరు 19: నిరాయుధీకరణ సమస్యను శాశ్వతంగా పరిష్కరించివేయాలని తాను అభిలషిస్తున్నట్లు సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ నేడిక్కడ తెలియజేశారు.

సమస్త దేశాలలో సాయుధ దళాలన్నింటికి స్వస్తి చెప్పవలెనని గనసూచన, ఆయుధ నిర్మాణంలో పోటీని తుద ముట్టించేందుకు సర్వోత్తమమైనదనిఆయన నొక్కి చెప్పారు.

శ్రీ క్రుశ్చేవ్ తనకు జరిగిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ, నిన్న ఐక్యరాజ్య సమితిలో నిరాయుధీకరణకు తాను చిత్తశుద్ధితో, పదార్థమంతో ప్రతిపాదన చేసినట్లు అన్నారు. అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తత ప్రబలి ఉన్న ఈసమయంలో ఏఅగ్రరాజ్యమూ ఇంతకంటె తక్కువ ఏర్పాటుకు ఒప్పుకోవజాలదన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"నేను అమెరికా, శ్రీ ఐసెన్‌హోవర్ రష్యా సందర్శించడం వల్ల ప్రచ్ఛన్న యుద్ధం అంతరించగలదని, ప్రపంచమంతటా సుహృద్భావం వెల్లివిరిసుగలదని ఆశిస్తున్నాను.

"నిరాయుధీకరణ పూర్తిగా జరిగిన మీదట మిగిలేది కత్తులూ, పట్కారులూను. వాటితో రష్యనులు, అమెరికనులు పోట్లాడుకో రనుకుంటాను.

"మానవజాతి పదాతిళాలలో మాకు విశ్వాసం ఉన్నది. వరులు జన్మించింది శాంతియుత వాతావరణంలో జీవించడానికే కాని ఒకరి కుత్తుకలు ఒకరు పగుకుకొనడానికి కాదు. క్రైస్తవమతి ప్రథమ సూత్రమే "మీరు మరెవ్వరినీ సంహరించరా" దన్నదే నన్ను విషయం గుర్తించాలి."

శ్రీ క్రుశ్చేవ్ న్యూయార్క్ నుంచి పదున్నర గంటలసేపు విమానంలో ప్రయాణంచేసి నేడిక్కడకు వచ్చారు. లాస్ ఏంజెలిస్ విమానాశ్రయంలో ఆయనకు మేయర్ శ్రీ నూరిస్ పోల్సన్ స్వాగతమిచ్చారు.

హాలీవుడ్‌లో విందు

తర్వాత శ్రీ క్రుశ్చేవ్ హాలీవుడ్‌కు వెళ్ళారు. అక్కడ ఒక పెద్ద ఫిలిం స్టుడియోలో ఆయన గౌరవార్థం విందు జరిగింది. విశ్వవిఖ్యాతి పొందిన సినిమా తారలు చాలామంది కూడా విందుకు హాజరైనారు.

లాస్ ఏంజెలెస్‌కు 30 మైళ్ళ దూరంలో వున్న "వాల్ట్‌డిస్నీ స్వప్నసీమ"ను శ్రీ క్రుశ్చేవ్ చూచేందుకు అవకాశం లేకపోయింది. రష్యన్ ఏర్పాట్లు లేనందున ఆయన అక్కడకు వెళ్ళలేదు. అందుకు ఆయన మిక్కిలి విచారించారు.

ప్రపంచదేశాల సైనికవ్యయం

సాలుకు 30 వేలకోట్ల డాలర్లు

ప్రపంచదేశాలు అన్నీ కలిసి సాలుకు సుమారు 80 వేల కోట్ల డాలర్లు గతిగా కొరకు ఖర్చుచేస్తూన్నవని, ప్రత్యేకంగా కొని పరోక్షంగా కొని ఆయుధాల నిర్మాణంలో నిమగ్నమై ఉన్నవారి సంఖ్య పదికోట్లు అని శ్రీ క్రుశ్చేవ్

(3 వ పేజీ చూడుడు)

బ్రిటన్ నుండి భారత్‌కు 190 లక్షల పౌన్ల ఋణం

పరతుల విషయమైలండన్లోమొరార్జీచర్చలు

లండన్, సెప్టెంబరు 19: భారతదేశానికి బ్రిటన్ సహాయంగా ఇవ్వనున్న 190 లక్షల పౌనుల రెండవ అప్పు పరతులను గురించి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ఇక్కడ సమాలోచనలు జరపగలరని తెలుస్తున్నది.

మొదటిదఫా అప్పు పరతులలోనే రెండవ అప్పునుకూడా యివ్వగలరని తెలుపబడుతున్నది. మొదటి దఫా అప్పు రెండు భాగాలుగా తీర్చకలిపి వుంటుంది. మొదటిభాగం పది సంవత్సరాలలోను, రెండవభాగం ఇరవై సంవత్సరాలలోను చెల్లిస్తారు. ఎగుమతుల పరిపతి సంఘంవారి ఈ రెండవ అప్పు ఏర్పాట్లు చేస్తారు.

రష్యాతో భారతదేశం కొత్తగా చేసుకున్న ఒప్పందికలోని అప్పు చెల్లింపు పద్ధతులను బ్రిటిష్ అధికారవర్గాలు శ్రద్ధగా పరిశీలిస్తున్నట్లు చెప్పబడుతున్నది. భారత ఆర్థికమంత్రి లండన్‌లోవుండగా ఈ విషయాలన్నీ చర్చకు రాగలవట.

కొత్త రఘురామయ్య

గుంటూరుకు ప్రయాణం

హైదరాబాదు, సెప్టెంబరు 20: భారత రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, ఇవాళ్ళ విమానంలో ఢిల్లీనుంచి ఇక్కడికి వస్తారు. ఇక్కడినుంచి కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ లాల్ బహదూరు శాస్త్రిగారి కలిసి కొగులో బయలుదేరి గుంటూరు వెడతారు. గుంటూరులో రేపు జరగనున్న పౌరసన్మాన ఉత్సవానికి ఆయనతో కలసి భోజనం చేశారు కూడా.

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
చింతలూరు
ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు. ఏజెన్సీలు కలవు.
పికింద్రాబాదు బ్రాంచు 7-2-148 హన్మాన్‌గంజి వారి పోలిసుస్టేషనుఎదురు.

గ్రీన్ దర్బార్ వత్తులు
దర్బార్ కోకిల వత్తులు

ఈ వారము ఆకర్షణలు

ఇండియాలోని ఆకర్షణలు, పనిచేసే నేర్చుకొనుట, కేరళి, గోదావరి, కాశ్మీరు వనంతము, ఇటువలి భారతదేశ వార్తాచిత్రములు.

పిల్లల థియేటరు

(మూంబో రోడ్)

నందు ఫిలిప్స్ డివిజన్ డాకు మెంటరీ బాగు పై నలచిత్రాల ప్రదర్శింపుదు. సోమ, మంగళ, బుధ, గురువారములు సా॥ 6 గం॥ టకు 0-25 వ॥ కై॥

D. A 59/220

అగ్నేయ రైల్వే

ఈ క్రిందివానిని సప్లయి చేయుటకు టీలు పిలవ కెండర్లు కోరబడుచున్నవి.

(i) టెండరు నెం. CON/COS/88/H(c)/59 మెల్లక్ వార్నిష్ రెండు కోటింగులకవిన 11" × 8" టి. డబ్ల్యు. జంక్షన్ బాక్సులు 26500 నెంబర్లు సప్లయి చేయుట. ధరావతు సొమ్ము రు. 475. టెండర్లు 26-10-59 తేదీ మధ్యాహ్నం 12గంటలకు తెరువబడును.

(ii) టెండరు నెం. CON/COS/84/H(c)/59 ఐ.ఇ. డబ్ల్యు. కొటలాగ్ రెఫరెన్సు అర్. 157 లేక ఆ ప్రకారం వుండగల కంట్రోల్ టైప్ పాలస్ 2 డి, పి.డి.టి. స్విచ్చులు, మూతలతో, 250 నెంబర్లు సప్లయి చేయుట. బయానా సొమ్ము రు. 500. టెండర్లు 27-10-59 మధ్యాహ్నం 12గంటలకు తెరువబడును.

టెండరు ఫారములు కంట్రోలర్ - ఆఫ్ స్టోర్సు, (కన్‌స్ట్రక్షన్ సెక్షన్ 5) అగ్నేయ రైల్వే, గార్డెన్ రీచ్, కలకత్తా-23 వారి వద్దనుండి బుక్కొక్క టెండరు కాపీకి రు. 2 వంతున ఇతర ప్రాంతాల ఫరముల వారు మనియార్డరుద్వారా చెల్లించియు స్థానిక ఫరముల వారు నేరుగా చెల్లించియు పదరు చీఫ్ క్యాషియర్, అగ్నేయ రైల్వే, గార్డెన్ రీచ్, కలకత్తా-23 వారినుండి పొందిన క్యాష్ రశీదును హాజరు పరచి పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగు జమ రాదు.

బయానా సొమ్ము క్రింద పైన తెలిపిన పనకు చీఫ్ క్యాషియర్, అగ్నేయ రైల్వే, గార్డెన్ రీచ్ కలకత్తా వారివద్ద డిపాజిట్టుచేసి, పొందిన రశీదును, టెండరుతో జతపర్చవలెను. లేనంతట పదరు టెండర్లు నిరాకరింపబడును. రైల్వే చే అమోదింపబడియున్న కంట్రాక్టర్లు, ఈ రైల్వేలో యిదివరకే రు. 1000 డిపాజిట్టు కట్టియున్న యెడల, వారు మరల డిపాజిట్టు కట్టనవసరం లేదు. ఈ రైల్వే కంట్రాక్టర్ పట్టిలో లేని కంట్రాక్టర్లు తాము ఇక్కడ కంట్రాక్టు చెల్లించిన సర్టిఫికేటుకూడా టెండరుతో పంపవలెను.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు.

కావలెను

మా శాఖలకు పార్టుటైమ్ ఎజెంట్లు కావలెను. పత్రములకు ఉచిత స్టాంపిల్సుకు వ్రాయగోరదగినది. Girson Knitting Works, Ludhiana (100)

ఎజంట్లకు మంచి అవకాశము

కళ్లికోట కాలేజి లాటరీ

టిక్కెట్లు (ఇయిజు రు. 85,000 టిక్కెట్టు రు.1-15వ. పై 4టిక్కెట్లు రు.3-60వ. పై 18 టిక్కెట్టు రు.12-60వ. పై. మురింపు 30-9-59కలదు 18-10-59 నిబంధనలకు 15వ. పై పోస్టేజి పంపండి. టిక్కెట్టు మనీఆర్డరు పంపండి:

దయాల్ & కో., ఏలూరు, పి॥గో॥జిల్లా.

అగ్నేయ రైల్వే

అమ్మకము నోటీసు

గజ్జలకొండనుండి నెం. 103 గూడ్సు రైలు నందు నెం. CR. 18052 వాగనులో 20-4-58 తేదీన GJJ. 52/2 CHE. 7½ PSBN. సరుకులో వచ్చిన 1 సరుకు బస్తాలు 1 కేసు బలపములు, తరువాత కోరక నేపనులో నిల్వవుండి పోయినందున, పదరు కేసును బహిరంగ వేలములో 1959 అక్టోబరు 7 వ తేదీ బుధవారము క్రిస్టుకొండోడి గూడ్సు షెడ్ ఆవరణములో విక్రయింపబడును. పాట పెట్టదలచినవారు పకొలములో హాజరు కోగోరదగినవారు. వేలము మరతుంబ, నిబంధనలు కావలసినవారు క్రిస్టుకొండోడి సేవక్ మాస్టరు వద్దకు తెలిసికొనవచ్చును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

పెలంనోటీసు

1959 అక్టోబరు నెల 7 తేదీన ఉదయం 9-0 గంటలకు విశాఖపట్నం హెచ్ పోరుయార్డు (మాచ్ ఖండ్ హైడ్రో-ఎలక్ట్రిక్ స్కీమ్) వద్ద పాత టైర్లు, ఇత్తడి, రాగి, ఉక్కు, యినుము, మొదలుగాగల పదమూడు రకముల వివిధ వస్తువులు లాట్లుగా వేలము వేయబడును వేలము, వస్తువుల పూర్తి వివరములు ఈ క్రింది చిరునామాలకు వ్రాసి తెలిసికొనవచ్చును.

1. సూపరింటెండింగు యింజనీరు, మాచ్ ఖండ్ హైడ్రో-ఎలక్ట్రిక్ స్కీమ్, మాచ్ ఖండ్ పోస్టు, కొరాపుట్ జిల్లా.
2. సూపరింటెండింగు, యింజనీరు, మాచ్ ఖండ్ హైడ్రో-ఎలక్ట్రిక్ స్కీమ్. బ్రాంచి ఆఫీసు, విశాఖపట్టణం-2.

(సం) కె. కొండయ్య.

సూపరింటెండింగు యింజనీరు.

మాచ్ ఖండ్ హైడ్రో-ఎలక్ట్రిక్ స్కీమ్. మాచ్ ఖండ్. కొరాపుట్ జిల్లా. టెలిగ్రామ్:-దుదుమంజర్ -మాచ్ ఖండ్

బెల్గారు, సెప్టెంబరు 17: నెలూరుకు ఎనిమిది మైళ్ళదూరంలోని రాకూరు గ్రామంలో క్రోపు పాగా తియారుచేస్తూండగా బయటకువచ్చిన జోగెమ్మ, లెత్తియ్య అనే వారిపై పెడి పడ ఊడిపడింది. వారిద్దరూ చనిపోయారు. ఇద్దరూ బ్రాహ్మణ (ప్రభుత్వ అనుపత్రిలో నుండేవారు. (స్వ. వి.)

హైదరాబాదు రాష్ట్రపతి మంగళవారం పదవీ విరమణ చేయనున్నారు. ఆరోజు పదవీ, గౌరవ పట్టికి (వ్రాయండి. బస్టాండ్ రోడ్డింగ్ హౌస్, పి. బి. నెం. 50. తిరుకంపం 1.

కావలెను

"కె. కె. హైస్కూళ్లు, మంగళగిరి, గుంటూరు జిల్లాను, జూనియర్ తెలుగు పండితుడు కావలెను. దరఖాస్తులు కరస్పాండెంటు గారికి పంపుము కాపీ D. E. O. Guntur North, Guntur కు పంపవలెను."

దేశరక్షణ శాఖ

న్యూఢిల్లీ నుండి భారత ప్రభుత్వ సరఫరాశాఖకు సబ్ ఇన్‌స్పెక్టర్లు కావలెను. ఈ ఉద్యోగములు తాత్కాలికము కానీ, కాలనిర్ణయములేకుండా పూడిగించబడుచు నే వుండవచ్చును. జీతము రు. 160-8-200-10-250. నెలకు కనుబత్తెము రు. 60. అదనపు కరువుబత్తెము నెలకు రు. 5. ఇంటిభాడుగ అలవెన్సు, పరిశీలకుల సెక్షన్ అలవెన్సు ఉద్యోగముచేసే స్థలములనుబట్టి ఇవ్వబడును. అర్హతలు: (1) ఏ యూనివర్శిటీనుండి గాని I క్లాస్ పట్టభద్రుడై యుండవలెను. లేక (2) II వ క్లాస్ పట్టభద్రుడై యుండవలెను. మరియు (ఎ) ఆటలలో నేర్పుగలిగి, కాలేజినుండి లేక యూనివర్శిటీనుండి బహుమతులు పొందియుండవలెను. లేక (బి) ఎన్. సి. సి. సభ్యుడుగావుండి కనీసం 'సి' సర్టిఫికేటు పొందియుండవలెను. (సి) ఇతర ప్రత్యేక అర్హతలు పొందియుండవలెను. వయసు: 1-4-60 తేదీనాటికి 25 ఎండ్లకు తక్కువగా వుండవలెను క్రమపైన పాకిస్తాన్ కొండిషీకులకు 28 ఎండ్లవరకు పొడిగింపబడును. షెడ్యూల్డుకులములు/తెగల అభ్యర్థులకు 30 ఎండ్లవరకు పొడిగింపబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు తమ స్వంతఖర్చులతో ప్రథమ ఇంటర్వ్యూకు హాజరుకావలెను. ఈ ఇంటర్వ్యూలీలున్నంతవరకు అభ్యర్థియొక్క స్వంత రాష్ట్రములోనే జరుగవచ్చును. ఆఖరు ఇంటర్వ్యూ జరుగుస్థలము తరువాత తెలుపబడును. ఉద్యోగము మెడికల్ సర్టిఫికేటుపై ఆధారపడియుండును. ఈ సరిఫికేటు ఒక సివిల్ అసిస్టెంటు సర్జన్ ఇవ్వవలెను. ఉద్యోగ ప్రాంతము: ఇండియాలో యెచ్చటనైనా వుండవలెను. అవసరమైన అర్హతలన్నీ వున్నయెడల షెడ్యూల్డుకులములు తరగతుల అభ్యర్థులే కోరుకొనబడుదురు. క్రింద తెలిపిన ఫారములో దరఖాస్తులను అండర్ శెక్రటరీ, (అడ్మినిస్ట్రేషన్) మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫేర్స్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ వారికి 30-10-59 తేదీకి మించకుండా చేరవలెను. ఆ తేదీకి దరిమిలా వచ్చిన దరఖాస్తులన్నీ ఆలోచనకు తీసికొనబడవు. దరఖాస్తులకలవరపు, పెద్దఅక్షరాలతో "సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగమునకు... రాష్ట్రమునుండి దరఖాస్తు (దరఖాస్తుదారుని రాష్ట్రము పేరు తెలుపవలెను) అని వ్రాసి పంపవలెను. ఆ విధముగా కవరుపైని వ్రాయని దరఖాస్తులు, అసంపూర్తి వివరములుగల దరఖాస్తులు వెంటనే నిరాకరింపబడును. దరఖాస్తుదార్లనుండియెతికిన తర్వాత ప్రత్యుత్తరాలు, విచారణలు అంగీకరింపబడవు.

మరా: సబ్ ఇన్‌స్పెక్టరుగా ఎన్నుకొనబడిన అభ్యర్థులు రు. 100-5-120-8-160 మరియు కరువుబత్తెము, ఇతర అలవెన్సులతో అసిస్టెంటు సబ్ ఇన్‌స్పెక్టర్లుగా తీసికోబడవచ్చును.

దరఖాస్తు ఫారాలు:

1. పూర్తిపేరు (పెద్దఅక్షరాలతో)
2. పూర్తి అడ్రసు (పెద్దఅక్షరాలతో)
3. వయస్సు, పుట్టినతేదీ, 4. విద్యార్హతలు (i) మెట్రిక్యులేషన్ తిరాతపరీక్ష అయిన కోర్సుల వివరము (ii) కాలేజి లేక స్కూలు పేరు (iii) పరీక్ష అయిన సంవత్సరము (iv) పొందిన క్లాస్ లేక డివిజన్ (v) తీసికొన్న సబ్జక్టులు (vi) పోస్టుగ్రాడ్యుయేటుపని చేసియున్న అ వివరములు (5) ఆడినఆటలు (6) యు. టి. సి., ఎన్. సి. సి. ఇతర అదనపు విద్యార్హతలు (7) తెలిసిన భాషలు, పరీక్ష అయినచో ఏ భాషలో (8) కొండిషీకులైన రిజిస్టరు నెంబరు (9) షెడ్యూల్డు కులము/తెగ లకు చెందియున్న ఆ కులము లేక తెగ పేరు (10) ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో పేరు ఇచ్చియున్న యెడల, ఎక్స్ఛేంజి పేరు, రిజిస్టరుచేసిన నెంబరు (11) సబ్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగమునకు రుసుము కొనబడినయెడల అసిస్టెంటు సబ్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగములో చేరుటకు ఇష్టపడేదీరా.

పాఠకుడు.

మరా: విద్యకు మరియు ఇతర యోగ్యతలకు కాందిన సర్టిఫికేట్ల కన్నింటికీ అటెస్టుచేయబడిన కాపీలు పంపవలెను. ఇవి తిరుగు పంపబడవు. DA 617 (8)

కాస్త్రియమైన

ఆయుర్వేద ఔషధములు

తయారు

జి.వి.రెడ్డి అండ్ కో

REGD.

గోపాలపురం, తూ.గో.జిల్లా

జ్వరి మహాపాడ్య సర్వమహాయము, చర్మవ్యాధులకు ప్రత్యేక చికిత్స కేటలాగు సలహాడ చిత్తం.

మరొక 'అధికార పత్రం' ప్రచురణ

చైనాప్రధాని లేఖకు నెలాఖరిలోగా జవాబు

చైనా, భారతశాల వివాదాలు గురించి భారత ప్రభుత్వం ఈ నెలాఖరిలోగా మరొక 'అధికారపత్రం' (వైట్ పేపర్) ప్రచురిస్తుందని తెలుస్తున్నది.

పరిహద్దు తగాయిదాలు, వాణిజ్య వ్యవహారాలు, టిబెట్‌లోని భారతీయుల స్థితి మున్నగు విషయాలలో భారత ప్రభుత్వం ఎన్నో లేఖలు పంపి ఉన్నది. చాలా నెలల గడచిన తరువాత వాటన్నిటికి సమాధానంగా చైనా ప్రభుత్వం పంపిన లేఖను ఆ అధికార పత్రంలో పొందుపరచడం జరుగుతుంది. చైనా లేఖను ప్రస్తుతం విదేశాంగ వ్యవహారాల శాఖ అధికారులు పరిశీలిస్తున్నారు.

సెప్టెంబరు 8వ తేదీన చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై పంపిన లేఖను ప్రధాని శ్రీ నెహ్రూ అత్యంతమైన శ్రద్ధతో పరిశీలిస్తున్నారని అధికారులు చెబుతున్నారు. దానికి శ్రీ నెహ్రూ ఈ నెలాఖరిలోగా సమాధానం పంపవచ్చునని తెలుస్తున్నది.

బొగ్గుగనిలో అగ్నిప్రమాదం

47 మంది కార్మికులను రక్షించే ఆశలేదు

గ్లాస్గో (స్కాట్‌లాండు), సెప్టెంబరు 19: ఇక్కడికి ఎనిమిది మైళ్ళదూరంలో ఉన్న బొగ్గుగనిలో నిన్న ఉదయం అగ్నిప్రమాదం సంభవించినదనీ, అని అంతర్భాగంలో 47 మంది కార్మికులు చిక్కుపడ్డారు. వారిని రక్షించే ఆశ విడిచిపెట్టుకొన్నట్లు ఈ ఉదయం ప్రకటించారు.

చిక్కుపడినవారిని చేరుకొని వారికి తీసుకొనిరావడానికి ప్రయత్నించిన ఇతర కార్మికులను మంటల మూలంగా గనినుంచి ఉపసంహరించవలసి వచ్చినది. అయినప్పటికీ మంటలు ఆర్పడానికి గనిలో కొంతభాగం నీరుతో నింపడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఏమైనా రక్షణ ప్రయత్నాలు మధ్యాహ్నంలోగా తిరిగి ప్రారంభించడం సాధ్యం కాదు.

కార్మికులు నిన్న ఉదయం తిన్న కానిది గని అంతర్భాగంలో ప్రవేశిస్తూ ఉండగా ఈ అగ్ని ప్రమాదం సంభవించినది. ఆరుగురు బయటపడి ప్రాణాలు దక్కించుకొన్నారు. ఒక కార్మికుడు మృతి చెందాడు. ఆ తని మృతిచెందాడని వెలికి తీసుకొనివచ్చారు. మరి 47 మంది అంతర్భాగంలో చిక్కుపడ్డారు.

ఒరిస్సా వరదల్లో 5 గురి మరణం

అధికార ప్రకటన

భువనేశ్వర్, సెప్టెంబరు 19: ఒరిస్సాలో వచ్చిన వరదలలో అయిదుగురు మరణించారని రాష్ట్రప్రభుత్వం నేడు వెలువరించిన ప్రకటనలో ఉన్నది. కటక్ జిల్లాలో నలుగురు మరణించారు. వదికి 18 చోట్ల గండ్లు పడినవి. 61,000 ఎకరాల పంట చెలు దెబ్బతిన్నవి. 300 ఇండ్లు కూలినవి. దాదాపు వెయ్యిఇండ్లు దెబ్బతిన్నవి.

పూరీ జిల్లాలో ఒకరు మరణించారు. 115 గ్రామాలకు వరదదెబ్బ తగిలినది. 207 ఇండ్లకు నష్టం జరిగినదని ఈ ప్రకటనలో ఉన్నది.

శ్రీ ఓ. పుల్లారెడ్డి

పదాతి, విమాన యుద్ధపాఠశాల తనిఖీ

హైదరాబాదు, సెప్టెంబరు 19: రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ ఓబుళంపల్లి పుల్లారెడ్డి, ఇక్కడి పదాతి, విమాన యుద్ధ శిక్షణ కేంద్రాన్ని నేడు దర్శించారు.

ఈ పాఠశాలకు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన ఇటీవలనే ప్రారంభోత్సవం జరిపారు.

ఈ పాఠశాలల వ్యవహార్త ఎయిర్ కమడోర్ పోంగ్లీ, శ్రీ పుల్లారెడ్డికి స్వాగతం చెప్పి, పాఠశాలలోని వివిధ భాగాలను చూపించారు.

రక్షణ శాఖ కార్యదర్శి, రేపు సోమవారంనాడు పనరంలోని ఇతర సైనిక సంస్థలను కూడా చూచి ఢిల్లీ వెళ్ళిపోతారు.

బాలుని దుర్మరణం

విషం కలిసిన రొట్టె తిన్నట్లు అనుమానం

మానుమాన్ జంక్షన్, సెప్టెంబరు 16: తాళ్లమూడిలో శ్రీ కోగంటి సుబ్బారావు కుమారుడు పదకొండేండ్ల బాలు సుగల నాగేశ్వరరావు విషం కలిసిన రొట్టె తిన్నందున మరణించినట్లు గ్రామంలో అనుమానం తగిలింది. ఆ గ్రామకరణం నుంచి ఫిర్యాదు రాగా, పెదపాడు పోలీసు అధికారులు శవానికి కావలా ఏర్పాటుచేయించి పై అధికారులకు తెలిపారు. జిల్లా మెజిస్ట్రేటు శ్రీ కోర, డిప్యూటీ తహసీలుదారు వచ్చి, శవాన్ని వెలికి తీయించి, శవపరీక్షకు గాను కొన్ని భాగాలు తీసుకుని ఏలూరు వెళ్లారు. దర్యాప్తు సాగుతోంది. (స్వ. వి.)

క్రీడారంగం

మహమ్మడన్ స్పోర్టింగ్, గూర్ఖా బ్రిగేడ్‌ల పోటీ డ్రా

ఐ.ఎఫ్.ఎ. షీల్డ్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

కలకత్తా, సెప్టెంబరు 20: ఐ.ఎఫ్.ఎ. షీల్డ్ ఫుట్ బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్ రౌండులో గతపాయంకాలం కలకత్తా మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టును, ఛేరామాన్ గూర్ఖా బ్రిగేడ్ జట్టును జరిగిన పోటీ డ్రా అయినది. ఉభయదళాల వారు చరొకగోలు చేశారు. అదనంగా వ్యవధి ఇచ్చినా ఫలితం అనిర్ణీతంగానే ఉండిపోయినది. ఈ జట్లకు తిరిగి రేపు పోటీ జరుగుతుంది.

నిన్న సెంటర్ ఫార్వర్డ్ స్థానంలో లాహిరి ఆడినారు. దానితో గూర్ఖాల బలం ఇనుమడించింది. ప్రతిపక్షంలో వారికి పైచేయిగా ఉన్నది. అయినా అరగంట తరువాతకాని గూర్ఖాలు గోలు చేయ లేకపోయారు. లెఫ్ట్ అవుటు పురాణ్ బహదూర్ ద్వితీయార్థంలో జ్ఞానీ బహదూర్ స్థానంలో లెఫ్టినగా ఆడినారు. గూర్ఖాల దాడులన్నిటికి పురాణ్ బహదూర్ నాయకత్వం వహించారు. రైట్ అవుటు దేవ శిరణ్ చక్కనైన వేగం, ఒంటిని అదుపులో ఉంచడంలో గొప్ప నేర్పు ప్రదర్శించి ఎదిరి పక్షంలోని బాక్సును చీల్చుకు పరిచారు.

ఉత్తరార్థంలో ఎనిమిది నిమిషాలకు మహమ్మడన్స్ గోలుచేసి ఏమ ఉజ్జీ అయ్యారు. ఆ తరువాతకాని ఆట వారి స్వాధీనంలో లేదు. గూర్ఖాల ఫార్వర్డ్స్ నిరంతరాయంగా సాగించిన దాడులు నిరోధించడానికి మహమ్మడన్స్ బాక్సు ముమ్మర అహ్మద్, రఫత్ విశేషంగా శ్రమించవలసి వచ్చినది. మహమ్మడన్స్ జట్టులో రైట్ ఇన్ రహ్మత్తుల్లా తన ప్రతిభకు తగినట్లుగా ఆడలేకపోయారు. కాని యమని, సలాహుద్దీన్. సమ్ముముగా ఆడి గోలు చేయడానికి ప్రయత్నిస్తూ ఉన్నారు. ఆఖరిని మహమ్మడన్స్ తిరుపు గోలు చేసినది కూడా సలాహుద్దీన్.

ఆట ప్రారంభంలో గోలు చేయడానికి లభించిన రెండు అవకాశాలను గూర్ఖాలు వినియోగించుకోవలేక పోయారు. అరగంట గడిచిన తరువాత మహమ్మడన్స్ బాక్సు అందరి వెనుకకు పురాణ్ బహదూర్ బంతిని 'లాబ్' చేశారు. దానిని అందుకొని లాహిరి 'హెడ్' చేసి గోలుచేశారు. ఉత్తరార్థంలో దేవ శరణ్ 'ఫ్లాగ్ కిక్' ఆధారంగా లాహిరి తిరిగి 'హెడ్' చేశారు. కాని మహమ్మడన్స్ లెఫ్టుబాక్ రఫత్ దానిని అడ్డుకొని గోలు కొకుండా కాపాడినారు.

ద్వితీయార్థంలో ఎనిమిది నిమిషాలు గడిచిన తరువాత మహమ్మడన్సుకు గోలుచేయడానికి అవకాశం లభించింది. రహ్మత్తుల్లా బంతిని రైట్ అవుటు సయ్యద్ అహ్మద్ కు అందచేశారు. అతడు తిరిగి గోలువద్దకు పంపగా సలాముద్దీన్ దానిని అందుకొని దగ్గరి నుంచి గోలులోకి పంపారు.

బొంబాయి జట్టుకు లతీఫ్ నాయకత్వం

బొంబాయి, సెప్టెంబరు 19: జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే బొంబాయి జట్టుకు భారత ఒలింపిక్ జట్టు కాప్టన్ ఎ. లతీఫ్ కాప్టన్‌గా నియమితులైనారు.

అయితే లతీఫ్ 'అమెచ్యూర్' ప్రతిపత్తివిషయంలో అధికారప్రకటన ఏమీ వెలువడలేదు. పశ్చిమ భారత ఫుట్ బాల్ సంఘం వచ్చేవారం సమావేశమై ఈ అంశాన్ని చర్చించనున్నది. ఆ సమావేశంలోనే బొంబాయి జట్టు ఎన్నికను ఆమోదించడం, కాప్టెన్‌ను నియమించడం కూడా జరుగుతాయి.

బొంబాయి జట్టుకు ఈ దిగువ పేర్కొన్న ఆటగాళ్లు ఎన్నికైనారు: గోల్—వారాయణ్, రమణ్. బాక్స్—లతీఫ్ (కాప్టన్). చంద్రశేఖర్, శేఖర్, గోవర్ధన్, రెడ్డి. హాఫ్స్—అయూబ్, జిగ్నిస్, ఇంద్రజిత్ సింగ్. ఫార్వర్డ్స్—జాన్ ఫ్రాన్సిస్, పెల్లీడీ సోజా, జాఫర్, ఫ్రాంకో, దేవదాస్, విఖోలాస్, బిరాండా, డరిక్ డి సోజా, అశ్వత్థ్ స్వామి, జోడీసా, ముఖ్తార్, లక్ష్మణ్. ముకర్జీ (విదర్భ), లక్ష్మణ్ (మహారాష్ట్ర) మినహాగా తతిమ్మా ఆటగాళ్లు అందరు బొంబాయి నగరానికి చెందినవారే.

ఆసియా ఫుట్‌బాల్ పోటీలు

త్రివేండ్రమ్, సెప్టెంబరు 19: ఆసియా ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు త్రివేండ్రమ్‌లో కాక ఎర్నాకులమ్‌లో నవంబరు 28వ తేదీని ప్రారంభం అవుతుందని నిర్వహణ సంఘ సమావేశకర్త శ్రీ ఇ. పి. ఈపెన్ ప్రకటించారు.

ఇది తాత్కాలిక నిర్ణయమని, పోటీలలో పాల్గొనే దేశాల సౌకర్యార్థం ఆ తేదీ తరువాత రెండుమూడు రోజులకు ప్రారంభించడం జరుగవచ్చునని కూడా ఆయన కాప్టెన్నారు.

నిర్వహణ సంఘం పెప్టెంబరు 21వ తేదీని ఎర్నాకులమ్‌లో సమావేశమై ఈ కార్యక్రమం నిర్ణయిస్తుందని శ్రీ ఈపెన్ అన్నారు.

భారత నౌకాబలం హాకీలీగ్ ఛాంపియన్‌షిప్

ఎర్నాకులమ్, సెప్టెంబరు 19: 12వ ఫ్లీట్ స్కాడ్రన్ జట్టు నేడు భారత నౌకాబలం హాకీ లీగ్ ఛాంపియన్‌షిప్ గెలుపొందినది.

నేడు ఇక్కడ జరిగిన ఫైనల్ లో 1 వ ఫ్లీట్ స్కాడ్రన్ జట్టు 2.0 గోల్సుతో ఐ. ఎన్. ఎస్. ఢిల్లీ జట్టును ఓడించినది.

ఈ లీగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నాలుగు జట్లు పాల్గొన్నవి. 12 వ ఫ్లీట్ స్కాడ్రన్ జట్టుకు 6 పాయింట్లు లభించినవి. తతిమ్మా 14 వ ఫ్లీట్ స్కాడ్రన్, 11 వ డెస్ట్రాయర్ స్కాడ్రన్, ఐ. ఎన్. ఎస్. ఢిల్లీ జట్టు.

బహుమతి ప్రదాన సందర్భంలో జరిగిన సభకు నౌకా బలాధ్యక్షుడు వైస్ అడ్మిరల్ రామదాస్ కటారి అధ్యక్షత వహించారు. బహుమతులను సంచిపెట్టారు. ఛాంపియన్‌షిప్ గెలుపొందిన జట్టు కాప్టన్ ఒలింపిక్ ఆటగాడు లెఫ్టినెంట్ నందా సింగ్‌కు అడ్మిరల్ కటారి ట్రోఫీ బహూకరించారు.

ఆంధ్ర ప్రదేశ్ రంత పోటీలు

హైదరాబాద్, సెప్టెంబరు 19: ఆంధ్ర ప్రదేశ్ ఈత ఛాంపియన్ షిప్ పోటీలు అక్టోబర్ మొదటి వారంలో ఎక్కడ జరుగుతాయి.

ఆంధ్ర ప్రదేశ్ ఈత సంఘానికి అనుబంధంగా ఉన్న సంఘాలు ఈ పోటీలలో పాల్గొనే తమ ప్రతినిధుల పేర్లను అక్టోబర్ 2వ తేదీలోగా రాష్ట్రసంఘానికి తెలియపరచవలసి ఉన్నది. వారిలో నుంచి జాతీయ పోటీలలో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ జట్టును ఎన్నుకోవడం జరుగుతుంది.

ఆకాశవాణి

హైదరాబాదు (ఎ)

మంగళవారం, సెప్టెంబరు 22:

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 (విజయవాడ నుండి రిలే) 7 తె. వా 7-15 ఎమ్. గోపాలాచారి (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా 8-15 హిందీ వా 8.30హిం.సం. పాఠం.

మ॥ 12-30 కార్మిక కార్యక్రమం 1 శ్యామలా దేవి 1-30 రెడ్ ఆరెబుల్ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రి: ప్రసంగం. 1-40 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు 1-50 తె. వా 1-30 వయోలిన్: నిలయ విద్వాంసుడు 2-10 . ఉ.వా 2-20 ఉ. పాఠశాలలకు (ఉర్దూ) 3.45 ఉ. పాఠశాలలకు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 (ప్రాంతీయ వా. 6-15 కన్నడశ్రోతలకు 7 తె. వా 7.30) సాహిత్యసందిని 7-45 (శ్రోతల ఉత్తరాలకు జవాబులు(ఉర్దూ) 7-50 ఉర్దూ పద్యపఠనం. 8 (శ్రోతలు కోరిన పాటలు 8-30 వీణ: నిలయ విద్వాంసుడు 8 40 ఢిల్లీనుండి రిలే 9 ఆం. వా. 9-15 ఉ. వా 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందం (విజయవాడనుండి రిలే) 10 శ్యామలా దేవి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 (ఎ) వలె 6-45 ప్రసార సమాప్తి.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 (ఎ) వలె 2-10 వయోలిన్. 2-20 కర్ణాటక సంగీతగోష్ఠి 3-45 (ఎ) వలె.

(60.14 మీటర్లు)

సా॥ 6-00 (ఎ) వలె 6-15 గ్రామ కార్యక్రమం 7-00 తె.వా. 7-15 గ్రామ కార్యక్రమం7-30 (ఎ) వలె 7 45 వీణ: నిలయ విద్వాంసుడు 8-00 (ఎ) వలె 9-15 శాస్త్రీయ సంగీతం 9 30 (ఎ) వలె. 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-40 భక్తి రంజని 7. తె. వా. 7-15 ఎమ్. గోపాలాచారి 7-45 సంగీత శిక్షణ. 8. ఆం. వా. 8.15 హిం. వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే) 1. హెచ్ ఎం. ఎస్. శ్రీనివాసశాస్త్రి: ప్రసంగం. 1-40 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు 1-50 తె. వా 1-30 వయోలిన్: నిలయ విద్వాంసుడు 2-10 . ఉ.వా 2-20 ఉ. పాఠశాలలకు (ఉర్దూ) 3.45 ఉ. పాఠశాలలకు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 (ప్రాంతీయ వా. 6-15 కన్నడశ్రోతలకు 7 తె. వా 7.30) సాహిత్యసందిని 7-45 (శ్రోతల ఉత్తరాలకు జవాబులు(ఉర్దూ) 7-50 ఉర్దూ పద్యపఠనం. 8 (శ్రోతలు కోరిన పాటలు 8-30 వీణ: నిలయ విద్వాంసుడు 8 40 ఢిల్లీనుండి రిలే 9 ఆం. వా. 9-15 ఉ. వా 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందం (విజయవాడనుండి రిలే) 10 శ్యామలా దేవి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(313.1 మీటర్లు)

ఉ॥ 6.55 మంగళగానం, 7.00 సుదిప్రాచేలగళ్, 7-10 నేటి కార్యక్రమ వివరణ, 7-14 తె. వా. 7-30 పి. లక్ష్మీ నారాయణన్-వయోలిన్, 8-00 మధుర గీతం.

సా॥ 1.00 పరుపల్లి ఎలుచి, 1-30 గానమంజరి, 1-40 హిం. వా. 1-50 గీతమంజరి, 2-00 తె.వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 ఆర్. మహాలక్ష్మి: వీణ, 6.05 ప్రాంతీయ వార్తలు, 6-15 మహాఘనం శ్రీనివాసశాస్త్రిగళే: ప్రసంగం, 6-25 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7.15 తె.వా. 7.30 చిత్రగానం, 7.45 నివలె. 8.40 పంగ్లా ప్రసంగం. 9 సంగీతమాల. 9-15 హిం. కార్యక్రమం (తెలుగు) 9-30తిరుచ్చివలె. 9.50 తమిళ ప్రసంగం, 10 00 సంగీతామృతం, 10-30 వాతావరణ సూచన-ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41 32 మీటర్లు)

ఉ॥ 6.55 ఎ వలె 7 తె. వా. 7.15 సంగీతమంజరి 7-30 ఎ వలె 8 ఆం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కా. కార్యక్రమం(తమిళం) 1 ఎ వలె 1-30 ఆం. వా. 1.40 నాతి సంగీతం 1-50 తె.వా. 2 లలితసంగీతం.

(211 3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6 ఆం. వా. 6-05 ఎ వలె 6-15 టి. సుబ్రద్ర 7 తె. వా. 7-15 వేణువు: నిలయ విద్వాంసుడు 7-30 పుదుక్కోటై (తమిళం) 7-45 తిరుచ్చి వలె 9 ఆం. వా. 9-15 కోడ వీణ బరం: తమిళ నాటక 9-30 వాద్యబృందం (విజయవాడనుండి రిలే) 10 ఎ వలె. 10-30 ప్రసారసమాప్తి.

వెనుకబడ్డ వర్గాలకు కళాశాలల్లో సీట్లు ప్రత్యేకింపు

మైసూరు ప్రభుత్వ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు తీర్పు

బెంగుళూరు, సెప్టెంబరు 18: విద్యాపరంగా, సాంఘిక

MEC బ్యాటరీలు

అమ్మకము & సర్వీసు

సేషను

13, వెస్ట్ కాట్ రోడ్

(రాయపేట హాస్పిటల్ ఎదుట)

రాయపేట ... మద్రాసు-14

మీ బ్యాటరీ ఉచితంగా పరీక్షించుటకు మరియు సర్వీసు చేయుటకు మా బస్సుకు రండి.

చదివి, తెలుసుకోండి

కుటుంబ నియంత్రణమును గూర్చి అనేక విషయములు 'సంతానము' అనే తెనుగు పుస్తకములో వున్నాయి. ఇంటి పనిపిల్లలను పుట్టిగా, ఆరోగ్యంగా ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అవుసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఎ. వారు 'సంతానం' అనే పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వగ్రంథం. మీరు చదివి తీరవలసిన పుస్తకం. ఇది క్రింద చోటే దొరుకును. మూర్తి & వినాయకం బిల్డర్సు, పీటర్సుగోడ్డు, మద్రాసు-14 కు వ్రాస్తే వి. పి. ఖర్చుతో సహా రు. 8-50 లకు మీకు కూడ ఒక పుస్తకం వెంటనే పోస్టు ద్వారా పంపబడును.



నిర్భయ ప్రయాణానికి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యొక్క రూపాయల

ప్రయాణీకుల చెక్కులు

పెద్ద సొమ్ము మొత్తములను వెంటగొనిపోవ నక్కరలేకుండను చోరభీతిగాని డబ్బు అయిపోవునను భయముగాని లేకుండను, మీరు భారతదేశంలోను విదేశాలందును నిస్సంకోచముగా ప్రయాణం చేయవచ్చును.

100/-, 50/-, రూపాయలవిగా ఇవ్వబడే స్టేట్ బ్యాంకు యొక్క ప్రయాణీకుల చెక్కులు దివ్యమైన ప్రయాణ భద్రతగా ఉపకరించును. అవి బ్యాంకు ద్రవ్యవలె భద్రమైనవి. విన్న ఎక్కడైనను. ఏవేళయందైనను. లోకపు సొమ్మును పొందగలవిని.

1958 జనవరి నుండి బ్యాంకు కలిగించియున్న సేవా పదుపాయాలలో ఇది నూరొకటి. పూర్తి వివరముల కొరకు, మీ సరిహద్దులకల ప్రాంతి ఆఫీసులో మా పత్రిక పుస్తకము ఒక ప్రతిని అడుగండి లేదా మీ ప్రయాణపు ఏర్పాటులో పాల్గొనండి.

'SISTA'S-SB-15

'సూయజ్‌ను ఉపయోగించే హక్కు ఇజ్రేల్‌కు లేదు'

పాలస్తీనా సమస్యలో భాగమని నాసర్ ప్రకటన

కైరో, సెప్టెంబరు 19: "ఇజ్రేల్ నౌకలు సూయజ్ కాలువను ఉపయోగించేయటానికి సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ గమాల్ అబ్దుల్ నాసర్ ఈ కళ తిరిగి హామీ ఇచ్చారు.

"ఇజ్రేల్ మనతో యుద్ధం సాగిస్తూన్న దేశం. కనుక సూయజ్ కాలువను ఉపయోగించే హక్కు- ఇజ్రేల్‌కు లేదు" అని శ్రీ నాసర్ ఖండితంగా ప్రకటించారు.

అలెగ్జాండ్రియాకు సమీపంగా ఉన్న పోర్టుసైద్‌లో జరిగిన విలేకరుల సభలో ఆయన పైవిధంగా చెప్పారు. ఆయన ప్రసంగాన్ని కైరో రేడియో ప్రసారం చేసింది.

"ఇజ్రేల్ నౌకలు సూయజ్ కాలువను ఉపయోగించే విషయం పాలస్తీనా సమస్యలో భాగం. దీనికి మా కాలువను స్వాతంత్ర్యంతో సంబంధం మేమీ లేదు" అని కూడా శ్రీ నాసర్ చెప్పారు.

పోర్టుసైద్ ప్రజలు 1807 లో బ్రిటిష్ సైన్యాన్ని ఓడించారు. ఈ విజయానికి సంబంధించిన 152 వ వార్షికోత్సవాలలో శ్రీ నాసర్ పాల్గొన్నారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు: "అరబ్ జాతీయవాదాన్ని రూపుమాపడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదం ప్రయత్నిస్తున్నది. మనం సామ్రాజ్యవాదులను, సామ్రాజ్యవాదుల సులములను ఎదిర్చి పోరాడుతున్నాము.

"ఇజ్రేల్‌ను, ఇజ్రేల్‌ను బలపరిచే వారినికూడా నిర్జిస్తాము."

సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ నిన్న ప్రతిపాదించిన నిరాయుధీకరణ పథకాన్ని బలపరుచుతున్నట్లు శ్రీ నాసర్ ప్రకటించారు.

"నిరాయుధీకరణంవల్ల మానవజాతికి మేలు కలుగుతుంది. అయితే ఆఫ్రికా ఖండంలో సామ్రాజ్యవాదం అంతమైతేనే ఇది సాధ్యం" అని ఆయన చెప్పారు.

వివిధ దేశాలలోని సైనిక స్థావరానికి సంబంధించిన వివరాలు పేర్కొంటూ ప్రపంచమంతా భోగ భాగ్యాలతో తులతూగేటట్లు చేయడానికి ఆ డబ్బు చాలునని శ్రీ నాసర్ సూచించారు.

పశ్చిమదేశాల వైఖరిపట్ల నిరసన

సూయజ్ కాలువలో నౌకాయాన స్వాతంత్ర్యం గురించి ఈవారం విశ్వరాజ్య సమితిలో జరిగిన ప్రసంగాలను గురించి ప్రస్తావించినప్పుడు కోపోద్రేకముతో శ్రీ నాసర్ కంఠం కంపించినది. అంతే ఖచ్చితంగా ఆయా ప్రసంగాలకు సమాధానం ఇవ్వగలనని ఆయన అన్నారు.

(సూయజ్ కాలువలో నౌకాయాన స్వాతంత్ర్యాన్ని బ్రిటన్ మొదటినించి బలపరుచుతున్నదని, ఆ ప్రాంతంలోని అన్ని దేశాల శాంతియుతమైన వాణిజ్యానికి యీ కాలువకోసం వాడవచ్చునని ఆశిస్తున్నట్లు విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ చెప్పారు.)

ఈ ప్రసంగాలకు సమాధానమిస్తూ, "పాలస్తీనా ప్రజల హక్కులమాట ఏమిటి?" అని శ్రీ నాసర్ ప్రశ్నించారు.

"సూయజ్ కాలువలో నౌకాయానానికి స్వేచ్ఛవున్నది. అయితే ఈ సిద్ధాంతం ఏలాంటి పరిస్థితులలో కూడా ఇజ్రేల్ నౌకలకు వర్తించగలదు" అని ఆయన స్పష్టపరిచారు.

కొరుమిల్లివద్ద గండిపల్ల నష్టం

(1 వ పేజీ తరువాయి)

తమ నివాసాలకు ఇవ్వాళ్ళ తాళి వెళ్లారు.

కలకత్తానుంచివచ్చిన మెయిలు ఇవ్వాళ్ల సాయంకాలం అయిదింటికి ఇక్కడినుంచి మదరాసుకు బయలుదేరి వెళ్ళింది. గోదావరికివరద విపరీతంగా వచ్చినందున 16 గంటలపేపు గోదావరి వంతెనమీద రైళ్ళరాకపోకను నిలిపివేసిన సంగతి తెలిసినదే. ఇప్పుడు రైళ్ళ రాకపోకలు మామూలుగా జరుగుతున్నవి.

కుళ్ళలాకువద్ద ఈ నెల 17 వ తేదీన గోదావరిగట్టుకుపడిన గండిని పూడ్చుతున్నారు. ఈ గండిపడిన కొరుమిల్లి నష్టపడిన గ్రామాలనుంచి వచ్చిన వారికి ప్రజల సహాయంతో రవమ్య అధికారులు తగుసహాయం చేస్తున్నారు. ద్రాక్షారామంలో గోజూరు మరి రెండువేలమందికి భోజనం పెడుతున్నారు.

విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కె. వి. వెంకటరావు, ప్రధాన ఇంజనీరు [illegible] పరిస్థితిని తెలుసుకుని [illegible] చేయిస్తున్నారు.

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం నిన్నటికి 54.7 అడుగులకు తగ్గినట్లు వార్త వచ్చింది. (స్వ. వి.)

ఎరువుల ఫ్యాక్టరీ: కేంద్రం ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

రులను (డిజైన్లు), ఉత్పత్తి నైపుణిని అభివృద్ధి పరచటమే.

ఆంధ్రలో పరిశ్రమల అభివృద్ధికి మంచి నీళ్లు

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను అభివృద్ధి పరచటానికి చాలా మంచి అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో నిర్మించవలసిన వివిధ పరిశ్రమలను గురించి ముఖ్యమంత్రితో మాట్లాడాను.

రాజమండ్రి కాగితపు కర్మాగారాన్ని విస్తరించటంతోపాటు, రాష్ట్రంలో ఇంకో కాగితపు కర్మాగారాన్ని కూడా ఏర్పాటు చేయటానికి వీలుందేమో చూడవలసినదిగా ముఖ్యమంత్రికి సూచించాను.

ఎరువులకర్మాగారం నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించటం నాకెంతో ఆనందంగా ఉంది. రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న కర్మాగారంలో ఇది మొదటిది.

విదేశీ ద్రవ్యానికి ఇబ్బంది ఉండదు

దీనికి కావలసిన విదేశీ ద్రవ్యానికి మేమిక ఆలోచనచేశాము. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు."

ఈ కర్మాగారంపని అతి త్వరలో ప్రారంభం అవుతుందనీ. దీనికి సంబంధించిన భవన నిర్మాణాలు (సివిల్ వర్క్సు) మొదలైనవికూడా త్వరలో పూర్తి కావలసినవే అనుకుంటున్నానని శ్రీ శాస్త్రి తెలిపారు. కుటీర, లఘుపరిశ్రమలు ఎక్కువగా జనాన్ని ఆకర్షించటంకోసం, వాటిని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

భారతదేశంలో ఉత్పత్తిఅయ్యే ఈ పరికరాలను విక్రయించటంకోసం విదేశాల్లో అనేక విక్రయశాలలను ఏర్పాటు చేయాలని విరు సూచించారు.

శ్రీ భగవంతరావు ప్రసంగం

రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ వి. భగవంతరావు కేంద్రమంత్రితో ప్రారంభించిన స్వాగతం చెప్తూ, పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్, కొంత ఆలస్యంగా ప్రవేశించటంవల్ల రాష్ట్రఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయకంగా తయారైందన్నారు. దేశం యొక్క పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమంలో తనకు న్యాయంగా సంక్రమించవలసిన వాటాను రాష్ట్రప్రభుత్వం కోరుతున్నదనే ఆశిస్తున్నానన్నారు.

కుటీర పరిశ్రమలు, చేతిపనుల వివరాలలో ఈరాష్ట్రం ఇంకా ఎక్కువ అభివృద్ధి సాధించింది. అయినప్పటికీ, వేటి ఈపోటీశకంలో, వాటికి మంచి ఆర్థిక సౌష్టవాన్ని మాత్రం కలిగించవలసిఉంది. దీనికి ఎంతో సహాయ సహకారాలు, గట్టికృషి అవసరం.

రాష్ట్రంలోని కుటీరపరిశ్రమలు, చేతి పనులద్వారా తయారయ్యే సరుకుల అమ్మకానికి జిల్లాలలో విక్రయశాలలు, ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, టింబక్టూ, మద్రాసు నగరాల్లో అయిదు చోట్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటుచేయాలని నిర్ణయం జరిగింది.

గ్రామపరిశ్రమలు, చేతి వృత్తులను వ్యవస్థీకరించే విషయంలో సహకార సిద్ధాంతం ఈరాష్ట్రంలో నిలదొక్కుకున్నది. 1958 జూన్ ఆఖరున 855 మాత్రం ఉన్న పారిశ్రామిక సహకార సంఘాలు రెండవ పంచవర్షప్రణాళిక ఆఖరుకు 1200 అవుతాయని భావిస్తున్నాము.

చిన్నపరిశ్రమల ఉత్పత్తుల అమ్మకము, పంపిణీలకు, కేంద్రంలో నిజాతీకు లఘుపరిశ్రమలసంస్థ మాదిరి, లఘుపరిశ్రమల సంస్థను ఒకదానిని నెలకొల్పాలని ప్రభుత్వం యోచిస్తున్నది" అని శ్రీ భగవంతరావు విల్లడి చేశారు.

కొత్తపేట తాలూకాలో

పబ్లిక్ వర్క్సు మంత్రి పర్యటన

అంబాజీపేట, సెప్టెంబరు 19:— కొత్తపేట తాలూకాలో వరద దెబ్బతిన్న ప్రాంతాలను పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు, ప్రత్యేక ప్రధాన ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యంగారు, రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ ఎమ్. టి. రాజు ఇవాళ్ళ పరిశీలించారు. మంత్రితో పాటు తాలూకా [illegible] శ్రీ [illegible] కూడా పాల్గొన్నారు. [illegible] వరద దెబ్బతిన్న ప్రాంతాలను మంత్రి పరిశీలించారు.

వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలలో నిరుద్యోగం

వివరాల సేకరణకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబరు 20: రాష్ట్రంలోని 20 జిల్లాలలోను వ్యవసాయంమీద, వ్యవసాయేతర రంగాలమీద ఆధారపడే జనాభాలో నిరుద్యోగం ఎంతమేరకు ఉన్నదో వివరాలు సేకరించాలని ఆంధ్రప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఒకప్పుడు ఈపనిని ఆర్థిక గణాంక, సమాచార సంస్థకు అప్పగించాలనుకున్నారుగాని, ఇప్పుడు పునరావాస, ఉద్యోగకల్పన, శాఖ డైరెక్టరు కార్యాలయం ద్వారా జరిపించాలని ఉద్దేశిస్తున్నట్లుకూడా తెలిపింది. ఈ కార్యాలయం దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో ఒక పథకాన్ని రూపొందించి ప్రభుత్వానికి త్వరలో ఆమోదం నిమిత్తం సమర్పిస్తుంది.

ఇలా వివరాలు సేకరించటం చాలా ముఖ్యమని, ఫలితాలు ప్రతిజిల్లాలోను పరిస్థితి ఎలా వున్నదీ నిర్ణయించటానికి దోహదమిస్తాయని, ఆయా జిల్లాలలో ఉద్యోగవృత్తులు చూపించడానికి తగు పథకాలు రచించి చేయగలుగు కూడా వీలు అవుతుందని ఒక అధికారి ప్రతినిధి చెప్పారు.

నిరాయుధీకరణ: క్రుశ్చేవ్ ఆకాంక్ష

(1 వ పేజీ తరువాయి)

అంచనా వేశారు.

గతరాత్రి సమితి సర్వసభ్య సమావేశాలలో ప్రసంగిస్తూ క్రిందటి దశాబ్దంలో ప్రపంచదేశాలు రక్షణావసరాలకు ఖర్చుపెట్టిన డబ్బు 15 కోట్ల గృహాలు నిర్మించడానికి చాలునని ఆయన సూచించారు.

దానిలో కొంత అయినా వెనుకపడిన దేశాల సహాయానికి కేటాయించితే ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ఆర్థికాభివృద్ధి కార్యక్రమంలో కొత్తశకం ప్రారంభం అవుతుందని కూడా శ్రీ క్రుశ్చేవ్ చెప్పారు.

శ్రీ క్రుశ్చేవ్ వచ్చేవిడాది ఆఫ్రికా ఖండంలో చాలా దేశాలు దర్శించ సంకల్పించారని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. అయితే ఈవార్త ధృవపడలేదు.

బ్రిటన్ సుముఖత అమెరికా విమర్శ

న్యూయార్క్, సెప్టెంబరు 19: ప్రపంచమంతటా నాలుగేళ్ళలో సాయుధదళాలన్నింటిని నామమాత్రమైనా లేకుండా రద్దుచేయాలని సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ చేసిన ప్రతిపాదనగురించి విదేశాంగ మంత్రులు, ఐక్యరాజ్యసమితిలోని ప్రతినిధులు తమ తమ ప్రభుత్వాలతో సంప్రతిస్తున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వపు నిరాయుధీకరణ పథకానికి క్రుశ్చేవ్ పథకానికి పోలిక చాలా వున్నదని బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ వ్యాఖ్యానించారు.

సోమవారంనాడు ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం తిరిగి జరిగినప్పుడు శ్రీ క్రుశ్చేవ్ ప్రతిపాదన ప్రధాన చర్చనీయాంశం కాగలదు.

ఐక్యరాజ్య సమితిలో శ్రీ క్రుశ్చేవ్ చేసిన ప్రసంగంలో రష్యా ఈ విరుకు చేసిన ప్రతిపాదన ప్రత్యేకించినదని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ వ్యాఖ్యానించారు. కొంత ఆజమాయిషీలో, కొన్ని కట్టుదిట్టాలతో నిరాయుధీకరణకు ఇతర దేశాలు ఎంతవరకు అంగీకరిస్తే తాము ఆమేరకు అంగీకరించగలమని నిస్సంశయంగా చెప్పగలమనికూడా ఆయన అన్నారు.

ఆంధ్రలో పొగాకు వ్యాపార మాంద్యం

ఢిల్లీలో ఉన్నతస్థాయిన చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: ఆంధ్రలో పొగాకు వ్యాపారానికి ఏర్పడిన మాంద్యమును గూర్చి చర్చించుటకు మొన్న ఇక్కడ ఉన్నతస్థాయిని ఒక సమావేశం జరిగింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అధ్యక్షతను జరిగిన ఈ సమావేశంలో వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానందకనుంగో, కేంద్ర ఆదాయ, పౌర వ్యవహారాలమంత్రి డాక్టరు బి. గోపాల రెడ్డి, రక్షణ ఉపమంత్రి శ్రీ కె. రఘురామయ్య పాల్గొన్నారు.

పొగాకుపండించే ప్రాంతానికి ప్రతినిధి అయిన శ్రీ రఘురామయ్య ఈవ్యాపార పరిస్థితులనువివరించారు.

సంతానంకోసం నరబలి ప్రోత్సహించినందుకు జ్యోతిష్కునికి జీవిత ఖైదు

నడియాడ్, సెప్టెంబర్ 19: సంతానంగా ఉన్నతినోపలికి సంతానం కలగటంకోసం ఒక వృద్ధ స్త్రీ అంబాజీ అమ్మవారికి వాలు గేళ్ళ బాలికను బలి ఇచ్చిన సందర్భంలో, ఈ హత్యను ప్రోత్సహించిన జ్యోతిష్కుడు అమృతలాల్ జోషీకి కారాగారశిక్ష విధించారు. సంతానం లేని దంపతులు ఏకాభిప్రాయంతో కుట్రపన్ని, జ్యోత్స్నను అనే ఈ బాలిక హత్యకు కారకులైనట్లు వారిపై నేరారోపణ జరిగింది.

అయితే జడ్జి, వారిని నిర్దోషులుగా ప్రకటించారు. భర్త పేరు రాంఛోద్దాస్ మిల్లులో పనిచేస్తున్నాడు. వయస్సు 45 విళ్ళు భార్య పేరు లీలావతి. ఈమె ఉత్తరాది స్త్రీ. వయస్సు 30 విళ్లు.

జ్యోత్స్నను వంపిన వృద్ధ స్త్రీ మునెక్ బాయేనని జోషీ ఇచ్చిన వాఙ్మూలం ఆధారంగా జడ్జి పైవిధంగా తీర్పు చెప్పారు. ఈ వృద్ధ స్త్రీ మరణించింది. హత్యకు గురైన మరణించటంలో మునెక్ భాగ శాస్తి అయిందని వీరు పేర్కొన్నారు. నేరాన్ని దర్యాప్తు జరుపుతూ ఉండగా మునెక్ బా అకస్మాత్తుగా చనిపోయింది.

వృద్ధస్త్రీ మునెక్ బా, సంతానం లేని ఈ దంపతులు కలిసి 1957 ఏప్రిల్ లో జ్యోత్స్నను హత్యచేశారని నేరారోపణలు వాదించారు. అంబాజీ అమ్మవారికి నరబలి ఇచ్చేటయితే తమకు సంతానం కలుగుతారనే మూఢనమ్మకంతో ఈ దంపతులు, వృద్ధస్త్రీ కలిసి ఈ పనిచేశారట్లు వీరు పేర్కొన్నారు. జోషీ ప్రోత్సాహంతో ఈ పని జరిగిందన్నారు.

రు. 1,70,000 గెలవడానికి 500 అవకాశములు

పరిస్థానమును మొదటిచే అనుమతిపొందిన కె. పి. చారిటీ ఫండు లాటరీ టిక్కెట్లు కొనుగోలు రు. 1,70,000 లను గెలవండి. మొదటి బహుమతి రు. 85,000, 2 వ బహుమతి రు. 30,000, 3 వ బహుమతి రు. 10,000, మరి ఇతర బహుమతులు రు. 45,000. ముగింపు తేదీ 3-10-59; డ్రా తేదీ 18-10-59; బయట్లతో టికెట్టు రు. 1.25 నుండి 18 టికెట్టు రు. 18.00 మాత్రమే. మీ టికెట్టుపై మనియార్డరు పంపి ఈ అవకాశం పంపండి. బి. రామకృష్ణ (ఎ. పి.) అధికారముపొందిన సేల్స్ ఏజెంటు, పామిడి. అనంతపురంజిల్లా, కుళ్ళాయి గుడికి ఎదురు వచ్చు టికెట్టు కొన్న ప్రతి ఒక్కరికి పూర్తి ప్రయోజనాలిస్తు పంపబడును.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిస్థితి తర్వాతనుగురించిన్నీ మీగు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు యిష్టమగు ఒక పువ్వుగురించి రాయండి. మీరు వ్రాయాలి లేదీ, వేళ వివరములున్నూ, మీ పరిస్థితి చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము, గుణించి, మీగు కార్డువ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము. వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ధ్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి.చార్జీలు ప్రత్యేకం) గుప్తగ్రహము లేదా పున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన జోస్యాన్ని మీకు తృప్తిగా లేనియెడల పైకమువాపసు. ఒక పారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri. Raj Jyotishi (AP-3) Jullundur City.

మూడురెట్లు ప్రజాదరణపొందినది...



యూనియన్ బైసికిల్ ఉపకరణములు

ఇండియాలోగల ప్రతి నాణ్యగు సైకిళ్లలోను మూడింటికి సెన్-రాలె వారు ఉత్పత్తిచేసిన యూనియన్ బైసికిల్ ఉపకరణాలు బిగించబడి వుండగలవు. ప్రతి ఉపకరణం విడి విడిగా పరీక్ష చేయబడగలవు. నాణ్యతకు అవి ప్రసిద్ధిగాంచినవి.



సెన్-రాలె

తలనొప్పా?

సారిడన్ పుచ్చుకోండి

సారిడన్ తలనొప్పికి త్వరలో ఉపశమనము కలిగించి మీకు ఉత్సాహమును యిచ్చును. సారిడన్ అన్ని విధములైన నొప్పులకు త్వరగా మరియు పూర్తిగా ఉపశమనము కలిగించునని జ్ఞాపకముంచుకోండి.

12 పయా పైసలకు దొరకే ఒక సారిడన్ బిళ్ల పెద్దవారికి సరిపోయే ఒక పూర్తి మోతాదు. ½ లేక ¼ బిళ్ల పిల్లలకు చాలును.

ఏకైక పిస్టిబ్యూటర్లు: వాల్టాప్ లిమిటెడ్

TNY-3 TEL.

మాకు హమామ్ ఇష్టము... అని అందరూ అంటున్నారు



మృదువైన, మెత్తని, నురుగు...
దాని సూక్ష్మ కణమైన గుణమునకు ధన్యవాదాలు.
అది పరిశుభ్రపరచుచూ హాయిని గలిగించును...
హమామ్ వాడుటకు చాలా మంచిది మరియు పరిశుభ్రమైనది!
చాలా కాలము నిలవుండును...
అది చాలా పొదుపైనది!

కుటుంబమంతటికీ హమామ్ ఇష్టము



అది టాటా ఉత్పత్తి - కనుక అది మంచిది అని మీకు తెలియును.

సేఫ్ డిపాజిట్ లాకర్లు
ఇప్పుడు మా వద్ద లభించును.
ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
అడియార్ బిల్డింగ్ సబ్ బ్రాంచి
(పూర్తిగా యేర్కండిషన్ చేయబడినది)
158, మౌంట్‌రోడ్, మద్రాసు-2.



ఈ నెల 11 వ ఆచార్య వినోబాభావే 64 వ జయంతి సమావేశంలో గవర్నరు భీమసేన సచార్ ప్రసంగించారు.

ఇళ్ల అద్దెల నిర్ణయాధికారం జిల్లామున్సిఫ్‌లకే ఉండాలి

ప్రభుత్వం తలపెట్టిన సవరణ బిల్లుపై విశాఖన్యాయవాదుల సూచనలు

విశాఖపట్టణం, సెప్టెంబరు 15: పట్టణ న్యాయవాదసంఘం ఇటీవల సమావేశమై భవనాల అద్దె కంట్రోలు బిల్లును క్షుంచి కొన్ని తీర్మానాలు ఆమోదించింది.

రెవెన్యూశాఖ అధికారులకు బదులు అద్దెకంట్రోలు అధికారం జిల్లా మున్సబులకు ఇవ్వాలని, అప్పీలు విచారించే హక్కు సవరించే హక్కు ఇప్పటివలె సివిల్ కోర్టులకే వుండాలని, ప్రభుత్వానికి సూచించింది. పూర్తి వివరాలతో ఈక్రింది విధంగా ఒక వినతి పత్రాన్ని ప్రభుత్వానికి సమర్పించ నిశ్చయించింది.

"సవరణబిల్లు ప్రకారం జిల్లా కలెక్టరుకు అప్పీళ్ళ విచారణాధికారం ఇచ్చారు. కలెక్టరు తీర్పును సవరించే హక్కు రెవెన్యూబోర్డుకు, బోర్డు నిర్ణయాన్ని మార్చేందుకు ప్రభుత్వానికి హక్కు కలుగజేశారు. అద్దె నిర్ణయాధికారం ఆర్. డి. ఓ. కు ఇచ్చారు. ఆర్. డి. ఓ. కు అనేకమైన ఇతర పనుల వత్తిడివుంటుంది. కనుక నిర్ణయంలో ఆలస్యం జరగవచ్చు. కనుక మద్రాసులోవలె జిల్లా మునసబులను అద్దె నిర్ణయాధికారులుగా గుర్తించాలి. అప్పీళ్ళు సబ్ జడ్జీకి బదులు కలెక్టరును చేసుకోవడం క్రమంగా న్యాయస్థానాల హక్కులు సన్నగిల జేయడమే.

దీనికి ఇంకో ఉదాహరణ ఆంధ్ర కౌలుదార్ల చట్టం. దీనిప్రకారం తహశీలుదారు, లేదా, డిప్యూటీ తహశీలుదారు విచారణాధికారిగా వుంటారు. వారిద్దరిపై ఆర్. డి. ఓ. దే తుది నిర్ణయం. ఇక అప్పీలు లేదు.

వీటివలన వ్యక్తు ఇండ్లు, హోటలుకు, సంబంధించిన ముఖ్యమైన హక్కులు అనేకం పోతున్నాయి."

"అసలు ఇలా కోర్టుల అధికారాలు తీసివేసి అధికారులకు వాటిని అప్పగించటంలోగల ఉద్దేశం త్వరితత్వరగా వ్యవహారాలు తేలేట్లు చూడటమే నని ప్రభుత్వవాదన. కాని అనుభవాన్ని బట్టి చూస్తే కోర్టులకంటె అధికారులు తక్కువ ఆలస్యం ఏమీ చేయటంలేదు పైగా ఎక్కువ కూడాను. ఆర్. డి. ఓ అద్దె కంట్రోలు దరఖాస్తును పరిష్కరించాలంటే రెండేండ్లు పడుతుంది. సివిల్ కోర్టుల్లో దావాలు ఏడాదిలోగా పని తేల్తాయి. ప్రభుత్వమే గనుక వ్యవహారాలు త్వరిగా తేలాలంటే, అలా నిబంధనలు రూపొందించి జిల్లా మునసబులను, జడ్జీలను, అధికరించవచ్చు. వసతి కంట్రోలుపని ఎగ్జిక్యూటివ్ అధికారులకు వుండవచ్చు."

"సమర్థులైన న్యాయవాదులు, న్యాయమూర్తులు వుండగా ప్రభుత్వ అధికారులకు వ్యక్తు స్థిరాస్తులకు సంబంధించిన తగవులు పరిష్కరించే అధికారం ఇవ్వడం పనికి జరగంగాదు. పైగా ఇవన్నీ న్యాయశాస్త్రానికి సంబంధించినవి. అనేక చిక్కులు ఇందులో వున్నాయి."

"రాజ్యాంగంలోని 50-వ సూత్రమును, ఇప్పుడు ప్రతిపాదించిన బిల్లు భంగపరుస్తుంది. సివిల్ కోర్టుల అధికారాలు లాగివేయటం ఆ సూత్రాన్ని పాటించక పోవడమే. పైగా 7.వ సూత్రాన్ని కూడా దృష్టిలో వుంచుకోవాలి. ఈ సూత్రం ప్రకారం రాజ్యాంగం 4-వ భాగంలో 'ప్రభుత్వ విధానాలు కోర్టులు నిర్ణయించలేవు' అనివున్నా ఆ విధానాలు, సూత్రాలు వెనుకగల అర్థాన్ని గ్రహించి శాసనాలు రూపొందించటం ప్రభుత్వ కర్తవ్యం. ఎందుకంటే పరిపాలనకు ఆ సూత్రాలు ముఖ్యమైనవి."

ప్రొద్దటూరులో 7 గురి అరెస్టు

హైదరాబాదు, సెప్టెంబరు 18: లైసెన్సు లేకుండా దగ్గర ఆయుధాలను వుంచుకున్నారని సెప్టెంబరు 16 వ తేదీన ప్రొద్దటూరులో పోలీసులు వీరంరెడ్డి, కె. రామచంద్రారెడ్డి అనే వారితో సహా 7 గురిని అరెస్టుచేశారు.

వీరివద్ద లైసెన్సు లేకుండా ఆటోమాటిక్ పిస్తోలు, 4 తూటాలు అయిదు బరిసెలు, రెండు కత్తులు, అయిదు లాంటి లాఠీలు వున్నాయి. అరెస్టు చేసే సమయంలో వీరు ఈ ఆయుధాలతో ప్రొద్దటూరు పట్టణంలో తిరుగుతున్నారు. పోలీసులు భారత ఆయుధాల నిబంధన క్రింద వీరిమీద కేసు నమోదు చేశారు.

సామర్లకోట మార్కెట్‌లో విరివిగా ధాన్యం కొనుగోలు

అధికార్ల ఔదాసీన్యం: జిల్లానుంచి ఎగుమతి

సామర్లకోట, సెప్టెంబరు 19: మిల్లులలోవున్న ధాన్యంలో 40 శాతం కేంద్రం నిర్ణయించిన ధరలకు స్వాధీనం చేసుకోవాలన్న ఆంధ్రప్రభుత్వ ఉత్తర్వు కేవలం కాగితంమీదనే ఉండిపోయింది. టోకు వ్యాపారులు పెద్ద రైతులవద్ద ధాన్యం హెచ్చుధరలకు విరివిగా కొనుగోలుచేసి, ఎట్టి అడ్డూ, అవరోధమూ, లేకుండా జిల్లానుంచి ఇతర ప్రాంతాలకు ఎగుమతిచేస్తున్నారు.

విచారించగా, కేంద్ర ఆహారశాఖాధికారులు మిల్లులవారిని తమ స్వాధీన పరచాల్సిన కోటాగురించి వత్తిడిపెట్టటంలేదని తెలిసింది. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వ అధికారులుకూడా అడగటమే లేదట. సరుకులో 5 శాతం మిల్లర్లే స్వయంగా ప్రభుత్వానికి కంట్రోలుధరకు ఇస్తున్నారు.

టోకుపద్ధతులు సామర్లకోటధాన్యం పొ 164 బస్తా రు 28.75 నుండి, పై లకు రైతులవద్ద కొంటున్నారు. మిల్లువద్ద అదేధాన్యం వినియోగదారులకు రు 29.25 లకు లభిస్తుంది. మళ్ళీ పంచీధర, అమ్మకం పన్ను, వేరు. కంట్రోలుధరకు ఇక్కడ అమ్మేధరకు వున్న తేడా రు 7. ప్రస్తుతం ధరలు ఇలావున్నాయి.

ధాన్యం (పొ 164)		బియ్యం
అక్కుర్తి	రు 28.50	రు 43.12
సామర్లకోట	రు 29.25	రు 45.75
కిచిడీ	రు 31.00	రు 48.00

(స్వ. వి.)

తెనాలి కళాశాల

పాలకవర్గంపై దావాకొట్టివేత

తెనాలి, సెప్టెంబరు 18: తెనాలి కళాశాల పాలకవర్గ నియమ, నిబంధనల మార్పు ప్రతిపాదనలు పరిశీలించేందుకు ఎట్టి సమావేశాలు జరుపకుండా పాలకవర్గాన్ని అదేశించాలని కోరుతూ పిల్లల మర్రి రామమూర్తి, అడపా రాధాకృష్ణమూర్తి, దంద్రదమాలి సత్యనారాయణ, జల్లు కోటీశ్వరరావు, సూర్యదేవర లక్ష్మీనారాయణగారలు దాఖలు చేసిన దావాను, తాత్కాలిక ఇంజెక్షన్ కై పెట్టుకున్న దరఖాస్తును సబార్డినేట్ జడ్జీ శ్రీ కె. వెంకటరంగయ్య కొట్టివేశారు. కళాశాల పాలకవర్గం తరపున కార్యదర్శి శ్రీ ఎ. అహోబలరావు ప్రతివాదిగా ఉన్నారు.

పాలకవర్గ నిబంధనలకు చేయదలచిన మార్పులు అక్రమమని, సభ్యులుగా తమ హక్కులకు భంగకరమని వాదులు తమ దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ వాదులలో మొదటివారు ప్రధానదాతి. మొట్టమొదటి దాతికూడా. వారు రు. 20 వేలు విరాళమిచ్చి, ఆడిటోరియం కమిటీ పెట్టి, కళాశాల ఏర్పాటుచేయించి, శాశ్వత నిబంధనావళి రూపొందింపజేశారు. అందులో కొన్ని హక్కులు, సౌకర్యాలు, కొన్నిరకాల దాతలకు ఇచ్చారు. మొదటిదాతి పాలకవర్గ శాశ్వత సభ్యుడు, పైగా, సర్వసభ్యులు ఇద్దరిని నియమించే హక్కు కూడా ఉన్నది. ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం ఈ నెలాఖరుకు ముగుస్తుంది.

మొదటివారికి కార్యదర్శినుంచి ఒక తాఖీదు వచ్చింది. అందులో పాలకవర్గ నిబంధనలకు చేయదలచిన మార్పుల గురించి పరిశీలించేందుకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఉన్నది.

ఈ మార్పులవల్ల ప్రస్తుత పాలకవర్గం శాశ్వతంగా బలపడి, దాతల ఇతర సభ్యుల ప్రత్యేకహక్కులు తీసివేయటం జరుగుతుందని వాదుల అభిప్రాయం.

మొదటివారి మినహా తతిమా వలుగురు పురపాలక ప్రతినిధులు. ఇప్పుడు చేయదలచిన మార్పులు సర్వసభ్యహక్కులకు కూడా వ్యతిరేకమని వాదులు పేర్కొన్నారు. ఈ మార్పుల వల్ల పాలకవర్గంలో శాశ్వత సభ్యత్వపు హక్కు పోతుంది కూడాను. పురపాలక సంఘం అధ్యక్షులొక్కరే సర్వసభ్యులుగా వుంటారు. ఇప్పుడుకంటే నలుగురి సభ్యత్వం పోతుంది.

ఈ మార్పుల సారాంశం ఏమంటే: ఏ దాతి అయినా సరే, ఎంత డబ్బిచ్చి నప్పటికీ సాధారణ సభ్యుడుగానే వుంటాడు. ప్రత్యేక హక్కులుండవు. ఇటువంటివారంతా ఒక అధ్యక్షుని ఎన్నుకోవాలి. ఆయన రెండేళ్లు అధికారంలో వుంటారు. ఆయనను తొలగించడానికి అధికారం ఎవరికీ లేదు. అయితే ఆయన మాత్రం ఎవరినయినా బర్తరఫ్ చేయవచ్చు, లేదా నియమించవచ్చు. విరాళాలు స్వీకరించవచ్చు, నిరాకరించవచ్చు.

[కళాశాలకు పురపాలక సంఘం కూడా రు 1 లక్ష ఇచ్చివున్నది. అట్టి నిధితో సహా విరుగుడు పురపాలక సభ్యులు కళాశాల పాలకవర్గంలో సభ్యులుగా వుండవచ్చు. ఇప్పటివరకు ఉండిన ఏర్పాటు ఇది.] (స్వ. వి.)

విజయవాడ డ్రయినేజి

1960-61 లో రు 21¼ లక్ష ఖర్చు అంచనా

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, సెప్టెంబరు 19: ఈపట్టణ డ్రయినేజి పథకం క్రింద సివిజీఫారం అభివృద్ధి ప్రస్టిమెంటు పనుల నిమిత్తం 1960-61 లో రు 21.565 లక్షలు ఖర్చు చేయదలచారు. సివిజీ ఫారంకోసం స్థలార్జన విషయమై ఇంకా వుత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూనే వున్నాయి.

విజయవాడ డ్రయినేజి పథకమునకు 73 లక్షలకు పరిపాలనా సంబంధమైన మంజూరు రు 45.96 లక్షలకు సాంకేతిక మంజూరు లభించింది. 1956 మార్చి ఆఖరు వరకు 2.93 లక్షలు ఖర్చు అయింది. 1958 మార్చి వరకు అయిన మొత్తం ఖర్చు రు 17.572 లక్షలు. 1959-60 లో రు 7.574 లక్షలు 1960-61 లో రు 21.565 లక్షలు ఖర్చు పెట్టదలచారు.

మంచినీటి పరఫరా అభివృద్ధి నిమిత్తం రు 23.89 లక్షలు మంజూరు అయింది. 1956 ఆఖరు వరకు రు 1.29 లక్షలు ఖర్చు అయింది. 1961 మార్చి ఆఖరునకు రు 21.70 లక్షలు ఖర్చు కావచ్చు.

గాంధీనగరంలో రిజర్వాయర్ల నిర్మాణమునకు టెండర్లను ఆహ్వానించారు. అయితే స్థల నిర్ణయం జరగవలసివుంటుంది పని ప్రారంభం కాలేదు. లాండ్ అక్విజిషన్ ఆఫీసరు ఇంకా తమ తీర్పును ఇవ్వలేదు.

క్యాడ్‌బరీస్
చాక్లెట్ మీకు ఎందుకు
మంచిది?

కోకో బీన్

పాలు

ఎందుచేతనగా దీనిలో కాకా పాలలో నుండువల్ల శక్తి విలువయున్ను, సహజమైన కంపౌర్డ నాణ్యతయున్ను, శ్రేష్ఠమైన చక్కెర మరియు పుష్టికరమైన కోకో గింజలువున్నవి.

క్యాడ్‌బరీస్ మిల్క్ చాక్లెట్ యువకులకు ముసలివారికి ముఖ్యపరమైన ఆహారము. ఇది కాకా రుచిగానుండును!



క్యాడబరీ అనగా శ్రేష్ఠత!

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు
రింగోజోన్
ఆయింట్‌మెంట్ లేక లోషను
RINGOZONE
RINGOZONE FOR RINGWORM ECZEMA ETC
RINGWORM OINTMENT
జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

కుటుంబంలోని
ప్రతి ఒక్కరికీ చాలా మంచిది

క్రిమిదోషాన్ని నివారించగల వేప నూనెతో ఇంపైన సుగంధంతో తయారు చేయబడిన మార్గో సబ్బు అతి లేత చర్మానికి కూడా హాని కలగనిది. మార్గో సబ్బుకు విశేషంగా వచ్చే సుగంధ చర్మ రంధ్రాలలోనికి పోయి చర్మాన్ని అన్ని దోషాలనుంచి శుభ్రపరచగలదు. ఉత్పత్తి చేసేదప్పుడు ప్రతి సబ్బులోను పరీక్ష చేయబడిన మార్గో సబ్బు మిమ్మల్ని పరిశుభ్రంగా లోలోపల ఉత్సాహంగాను వుంచగలదు.

మార్గో సబ్బు
కుటుంబం మొత్తం వాడతగిన సబ్బు
ది కలకత్తా కెమికల్ కంపెని లిమిటెడ్, కలకత్తా-27.
దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

ఇంటి పనులను సులభము చేయుటకు
Klearton క్లియర్‌టోన్
ఎలెక్ట్రిక్ కెటిల్ మరియు యిస్త్రీపెట్టె



ఇవిగో, యింకో రెండు నాణ్యమైన క్లియర్‌టోన్ తయారులు. అవి యింటి పనులను సులభము మరియు ఆనందకరము చేస్తాయి. మీ దగ్గరలోనున్న క్లియర్‌టోన్ లేక నేషనల్-ఎక్కో వ్యాపారివద్ద వాటిని నేడే చూడండి.

'క్లియర్‌టోన్' తయారులలో కొన్ని: ఇంట్లో వాడుకొనే విద్యుత్ ఉపకరణములు, వంటకు వాడే సాధనములు, వంటిల్లు మరియు కేంటీను పరికరములు. లాంపులు, ఫ్లోరెసెంట్ ట్యూబులు మరియు ఉపకరణములు, ఫ్లడ్‌లైట్లు మరియు ఉపకరణములు, లౌడ్‌స్పీకరు సిస్టములు, రేడియో భాగములు మరియు ఉపకరణములు, స్టీలు మరచ కుర్చీలు మరియు మేజాబల్లలు మరియు విద్యుత్ గడియారములు.



క్లియర్‌టోన్ ఎలెక్ట్రిక్ కెటిల్:
3 పింటులు పరుగుతుంది ఎసి/డిసి కరెంటుమీద పనిచేస్తుంది. చిట్టిదైనది మరియు పమ్మకముగా పనిచేస్తుంది. రు 40.00 నెట్*

క్లియర్‌టోన్ యిస్త్రీపెట్టె:
ఎసి/డిసి కరెంటుమీద పనిచేస్తుంది. బరువు 7 పౌనుడు మాత్రమే. కాగా మన్నుతుంది క్రోమియమ్ ప్లేటెడ్ రు. 17.50 నెట్*

* స్థానిక పన్నులు అదనము

GRB జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
ఒపేరా హౌస్, బొంబాయి 4 • 3, మదన్ స్ట్రీట్, కలకత్తా 13 • ఫ్రేజర్ రోడ్, పాట్నా 1/18, మౌంట్ రోడ్, మద్రాసు • 38/79, ఎల్విన్ జాక్సన్ పార్క్ రోడ్, బెంగుళూరు కోర్డియాన్ కాంపౌండ్, బాందిపు హౌస్, ఫిర్జీ • రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు
GRA. 7252

మనోహరమైన ఆకర్షణ... మరచరాని సుఖం...



లోక ప్రఖ్యాతిగాంచిన ఫోమ్‌బ్రెడ్ పాదరక్షలు నేడు ఇండియాలో వాడబడుచున్నవి. ప్రత్యేక ఆకర్షణీయతతోబాటు యీ పాదరక్షల నమూనాలు నూతన సౌఖ్యమును కలిగించును. బబుల్ రబ్బరుతో తయారైన యీ ఫోమ్‌బ్రెడ్‌లు కూర్చు హాయి, చిరకాల మన్నిక, అమూల్యతలు సాంప్రదాయకంగా తయారయిన యితర పాదరక్షలలోకూడ అగుపడవు. ఫోమ్‌బ్రెడ్ పాదరక్షలు ఒకసారి ధరించిన, యిదివరలో పొందనటువంటి సౌఖ్యానుభూతిని మీరే తెలిసికొనగలరు.

SIRWO
పాదరక్షం అంటుకున్నయెడ వర్షమునో తడిసి పోతపోయినదనచే, అవి ఎన్నటికీ తెగిపోవు.

Foamtreads
సిర్‌వో ఫోమ్‌బ్రెడ్స్—
నడకలో హాయికి
ప్రత్యేక తయారీదారులు:
సిర్‌వో
అలెప్పీ, కేరళ.
పాదరక్షలు—పర్సువి పట్టీలు మరియు రబ్బరు బిట్‌సోల్లు రూ. 7.95 నెట్ 1 కి
పాదరక్షలు—బంగారు ఎంబోసు అయిన పట్టీలు మరియు చర్మపు బిట్‌సోల్లు రూ. 8.95 నెట్ 1 కి
BOMAS-244 TE

మద్రాస్ ఆఫీసు: 8, సెంబుదాస్ వీధి, ఫోన్: 21812.
డిస్ట్రిబ్యూటర్లు:
"మహమ్మద్ ఇబ్రహీం & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్."
7/8, మౌంట్ రోడ్ - మద్రాస్ | 113/హెచ్, బ్రిగేడ్ రోడ్ - బెంగుళూరు.
అబిడ్ రోడ్ - హైదరాబాద్.
చేరుకల బోళ్లి పాపులన్నిటిలో లభించును.

మీరు
రోహిత్ గ్రూప్‌నుండి
కొన్నయడల మీరు
అత్యుత్తమమైనది
కొనుచున్నారు

కోకోనట్ మిల్స్ లిమిటెడ్ • శ్రీ కాయిర్ మిల్స్ లిమిటెడ్ • మిలన్ సిల్క్ మిల్స్ లిమిటెడ్ • పెయింట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ • మిల్క్ డైరీ • పి. డాక్టర్ అండ్ కో. ప్రైవేట్ లిమిటెడ్ • ఓరియంటల్ కార్పొరేషన్ లిమిటెడ్ • క్యారిబో ఎంగ్రేవింగ్ వర్క్సు ఆర్. ఎస్. ఇంజినీరింగ్ వర్క్సు

ఈ నాటి గుర్తు

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.